మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | ఆదివారం | 23-11-2025 | సంపుటి : 14 | సంచిక :167 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Sunday | 23-11-2025 | Volume :14 | Issue:167 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066


## ఐబొమ్మ రవి కేసు..

### మరో కీలక పరిణామం




**హైదరాబాద్, నవంబర్ 22 (నమస్తే హైదరా బాద్) :** ఐ బొమ్మ రవి కేసు లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులోకి తెలం గాణ సీఐడీ అధికారులు ఎంట్రీ ఇచ్చారు. ఈ క్రమంలో ఐబొమ్మ రవి వివరాలను సేకరించే పనిలో పడ్డారు. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ వైబ్ సైటులను ఐబొమ్మలో రవి ప్రమోట్ చేశాడు. అతని కి సంబంధించిన మరింత వివరాల కోసం సైబర్ క్రైమ్ పోలీసులను సీఐడీ అధికారులు కోరారు. ఇదిలా ఉండగా.. బెట్టింగ్ ప్రమోషన్ కేసులను కూడా సీఐడీ అధికారులు దర్యాప్తు చేస్తున్న సంగతి తెలిసిందే. మూడో రోజు కస్డడీలోకి రవి..కాగా, హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు రవిని గత రెండు రోజులుగా కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. రెండో రోజు కస్టడీలో భాగంగా ఆరు గంటలకు పైగా విచారించారు. ఈ విచారణ లో కీలక అంశాలు రాబట్టినట్లు తెలు స్తోంది. ఇవాళ (శనివారం) మూడో రోజు కూడా రవిని విచారించేందుకు అధికారులు సిద్ధమయ్యా రు. ఐబొమ్మ రవికి సినిమాలు సప్లై చేస్తున్న, సహకరి స్తున్న వారి వివరాలను సేకరిస్తున్నారు. ఏజెంట్లు, గేమింగ్ యాప్‌ల నిర్వాహకులతో రవికి ఉన్న లింకులపై ఆరా తీస్తున్నారు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు. అయితే ఈ కేసులోకి ఇప్పుడు తెలంగాణ సీఐడీ అధికారులు ప్రవేశించడంతో మరింత సమగ్రంగా విచారించే అవకాశాలు ఉ న్నాయి.

# పెన్నుల మీద మన్ను కప్పితే

# గన్నులై మొలకెత్తుతాయి



**హైదరాబాద్, నవంబర్ 22 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ మలిదశ ఉ ద్యమంలో తన ఆట, పాటతో ప్రజల్లో అద్భుతమైన చైతన్యం నింపిన కవి అందెశ్రీ సంస్మరణ సభ హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగింది. ఈ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై, అందెశ్రీ సేవలను కొనియాడారు. ఆయనతో పాటు మంత్రులు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ఆచార్య కోదండరాం వంటి ప్రముఖులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సమాజం పై తనకున్న అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారు. తెలంగాణ ప్రజలు అమాయకంగా కనిపిస్తారు కానీ.. అమాయకులు మాత్రం కాదని అన్నారు. ఈ గడ్డ మీద పుట్టిన ఏ ఒక్కరూ ఆధిపత్యాన్ని, అహంకారాన్ని, నిరంకుశ పాలనను సహించరని స్పష్టం చేశారు.

తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారుల పాత్ర కీలకమని.. చారిత్రకమైనదని సీఎం కొనియాడారు. గద్దరన్న, గూడ అంజన్న, అందెశ్రీ, గోరెటి వెంకన్న వంటి కవులు నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ తమ ఆట, పాటలతో ప్రజల్లో ఉద్వేగాన్ని నింపారని గుర్తుచేశారు. "వాళ్లు తీసుకొచ్చిన ఊపుతోనే తెలంగాణ కల సాకారమైంది" అని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. "పెన్నుల మీద మన్ను కప్పితే, అవి గన్నులై మొలకెత్తుతాయిబీ మీ గడీలను కుప్పకూలుస్తాయి" అన్న అందెశ్రీ నినాదాన్ని ఆయన ఉటంకించారు. ఎన్నడూ బడికి వెళ్లని అందెశ్రీ అద్భుతమైన 'జయజయహే తెలంగాణ' గీతాన్ని రాష్ట్రానికి అందించారని, అందెశ్రీ పాట లేకుండా తెలంగాణ ఉద్యమంలో ఒక్క సభ కూడా జరగలేదని తెలిపారు. తెలంగాణ సాకారమైన తర్వాత.. అందెశ్రీ వంటి కీలక వ్యక్తులను కనుమరుగు చేసే ప్రయత్నం జరిగిందని.. ఆ పాట పదేళ్లుగా మూగబోయి ఉండవచ్చని.. కానీ ప్రజల గుండెల్లో నిత్యం నిలిచిందని సీఎం పరోక్షంగా గత ప్రభుత్వాన్ని విమర్శించారు.

తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలు కోరుకున్న 'జయజయహే తెలంగాణ' గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించామని.. ప్రతి పాఠ్య పుస్తకంలో చేర్చామని గుర్తు చేశారు. తెలంగాణకు రెండు కళ్ల లాంటి వారైన అందెశ్రీ, గద్దరన్న వంటి వారి కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఐదు దశాబ్దాలుగా రాష్ట్ర సేవ చేసిన అందెశ్రీ కుటుంబాన్ని ఆదుకోవడం తన బాధ్యత అని ప్రకటించారు. కవులు, కళాకారులు, దళితులు అందరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో తెలంగాణ ఉద్యమం గురించి ఎక్కడ చర్చ వచ్చినా, అందెశ్రీ పేరు 'కోహినూరు వజ్రంలా' చర్చకు వస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు.

## మావోయిస్టులకు బిగ్ షాక్..

## భారీగా లొంగుబాటు



2 లో

## రేవంత్‌పై లక్ష్మణ్ ఫైర్



**న్యూఢిల్లీ, నవంబర్ 22 (నమస్తే హైదరాబాద్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి పారిశ్రామిక భూములను లాక్కుని పెద్ద కుంభకోణానికి తెరలేపుతున్నారని ఆరోపించారు. తెలంగాణలో ఇండస్ట్రీ భూములను బడా బాబులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దాదాపు పదివేల ఎకరాల పారిశ్రామిక భూములను లాక్కుంటున్నారని వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీకి కప్పం కట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఈ స్కాంకు పాల్పడుతున్నారంటూ ఎంపీ ఫైర్ అయ్యారు. నాడు కేసీఆర్ కూడా

2 లో

# అందెశ్రీ ఒక కోహినూర్ వజ్రం:




**హైదరాబాద్, నవంబర్ 22 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ ప్రాంతం ఎంత ప్రేమ చూపిస్తుందో.. అంతే పోరాటాన్ని కూడా చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు, కవులు, కళాకారులూ ఎన్నో పోరాటాలు చేశారని.. గతంలో నిజాం సర్కార్ కు సైతం ఎదురొడ్డి పోరాడిన చరిత్ర తెలంగాణకు ఉందని సీఎం రేవంత్ చెప్పారు.గద్దర్, గోరేటి వెంకన్న వంటి ఉద్యమకారులు తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని రూపకల్పన చేశారని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. బడికి వెళ్లని అందె శ్రీ.. జయ జయ హే తెలంగాణ గీతం రాసిన చరిత్ర తెలంగాణకు ఉ ందని రేవంత్ తెలిపారు. 'బాధతో.. ఉద్వేగంతో చెప్తున్నా.. తెలంగాణ రాష్ట్ర ప్రజలు జయ జయ హే తెలంగాణ పాటకు గౌరవం దక్కాలని కోరుకున్నారు. ఉద్యమంలో ప్రతి నాలుక మీద, ప్రతి వేదిక మీద జయ జయ జయహే తెలంగాణ పాట నిలిచింది. తెలంగాణ గీతం స్ఫూర్తి నింపిన కవులు, రచయితలను కించపరిచే విధంగా గత పాలకుల చర్యలు ఉన్నాయి' సీఎం రేవంత్ అన్నారు.'పెన్నే కదా మన్ను గప్పితే.. గన్ను అయినట్లు తెలంగాణ పోరాటాలు జరిగాయి. తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం జయ జయ హే తెలంగాణ పాటను ప్రభుత్వం గుర్తించింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన రావాలనేది అందె శ్రీ, గద్దర్ అన్న లాంటి వాళ్ల స్ఫూర్తితోనే ఏర్పడింది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వారి కుటుంబాలకు అండగా నిలవాలని నిర్ణయం తీసుకున్నాం. వారి కుటుంబాలకు ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం 9 మంది ఉద్యమ కారులను గుర్తించడం జరిగింది. అంతేకాకుండా రాబోయే రోజుల్లో ఫ్యూచర్ సిటీలో వారి కుటుంబాలకు ఇళ్లను నిర్మించి అండగా నిలుస్తాం. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర తెలంగాణ ఉద్యమ కారులది. దేశంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన చరిత్ర తెలంగాణ రాష్ట్రానిది. వర్గీకరణ అనేది ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యేలా ఉండాలి.. అలాగే సమాజాన్ని ముందుకు నడిపించాలానే ఉ ద్దేశంతో నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్ర మంత్రివర్గంలో దళితులకు పెద్ద పీట వేయడమనేది రాహుల్ గాంధీ ఆకాంక్షల మేరకే నిర్ణయాలు తీసుకున్నాం' అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.సమాజంలో ఎన్ని వజ్రాలు ఉ న్నా కోహినూర్ వజ్రానిదే అసలైన గొప్పతనం.. అలాగే కళాకారులు ఎంతమంది ఉన్నా అందె శ్రీ అన్న.. కోహినూర్ వజ్రంలా నిలుస్తారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన కవి దివంగత శ్రీ అందెశ్రీ సంస్మరణ సభలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు.

# ఇది మంచి పరిణామం



**ఖమ్మం, నవంబర్ 22 (నమస్తే హైదరాబాద్) :** వైరాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయటం మంచి పరిణామమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శనివారం నాడు వైరా నియోజకవర్గ కేంద్రంలో రూ.200 కోట్లతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ మోడల్ స్కూల్, వైరా నియోజకవర్గంలో రూ. 21 కోట్ల వ్యయంతో నిర్మించబోయే 7 సబ్ స్టేషన్ల నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 200 శాతం చార్జీలు పెంచింది తమ ప్రభుత్వమే అని చెప్పుకొచ్చారు.బడుగు బలహీన వర్గాలకు ఉన్నత విద్య ద్వారానే వారు ఉన్నత స్థానానికి చేరుతారన్నారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన బీఆర్ఎస్ పార్టీ డ్వాక్రా మహిళలను మోసం చేసిందని విమర్శించారు. తమ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలను ఇచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో రూ.590 కోట్లు వెచ్చించి నిరుపేదలకు రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యాన్ని అందించిన ఘనత తమ ప్రభుత్వానిదే అని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఉన్న మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించింది తామే అన్నారు.

తాను పుట్టిన ఈ నేలను తప్పనిసరిగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేశానని తెలిపారు. గతంలో వైరా రిజర్వాయర్ రైతుల కోసం నీటిని వదిలే విషయంలో జైలుకి కూడా వెళ్లినట్లు గుర్తుచేశారు. ఈ ప్రభుత్వం రైతులకు అంకితమని.. దోపిడీదారులకు, దొంగలకు కాదన్నారు. ప్రపంచంతో పోటీపడే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిచే విధంగా తీసుకెళ్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ఏసీబీ తుది నివేదిక.. కీలక అంశాలివే..



**హైదరాబాద్, నవంబర్ 22 (నమస్తే హైదరాబాద్) :** ఫార్ములా-ఈ కార్ రేస్ కేసు కు సంబంధించి ఏసీబీ అధికారులు తుది నివేదికను సిద్ధం చేశారు. ఈ నివేదికలో కీలక అంశాలను ప్రస్తావించారు. ఏ1 మాజీ మంత్రి కేటీఆర్, ఏ2 ఐఏఎస్ అధికారి అరవింద్, ఏ3 రెడ్డి, ఏ4, ఏ5లుగా ప్రతినిధులను తుది నివేదికలో ప్రస్తావించారు. ఫార్ములా-ఈ కార్ రేస్ నిర్వహిం

2 లో

## విషాదం..



2 లో

## పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు..

**హైదరాబాద్, నవంబర్ 22 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల కేటాయింపుకు ప్రభుత్వం కీలకమైన GO Ms. No. 46ని జారీ చేసింది. ఈ ఉత్తర్వుల్లో మొత్తం రిజర్వేషన్లు ఎప్పటికీ 50 శాతం దాటకూడదనే నిబంధనను స్పష్టంగా పేర్కొన్నారు. ఈ నియమం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళల రిజర్వేషన్ల మధ్య సమతుల్యత నెరవేరనుంది. ఈ చర్యతో గ్రామీణ పాలనలో న్యాయమైన ప్రాతినిధ్యం లభిస్తుందని అధికారులు భావిస్తున్నారు. రిజర్వేషన్ల కేటాయింపు రొటేషన్ విధానంలో జరగనుంది. అంటే గత ఎన్నికల్లో ఏ కులం లేదా వర్గానికి రిజర్వేషన్ కల్పించారో, ఈసారి వేరే వర్గానికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది. ఈ పద్ధతి ద్వారా ప్రతి సామాజిక వర్గానికి సమాన అవకాశాలు అందేలా చూస్తారు. దీనికి తోడు మహిళలకు కూడా రొటేషన్ ప్రకారమే స్థానాలు కేటాయిస్తారు. ముందుగా ఎస్టీలకు చెందిన స్థానాలను ఖరారు చేసిన తర్వాతే మిగతా ఎస్సీ, బీసీ రిజర్వేషన్లను నిర్ణయిస్తారని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ క్రమబద్ధమైన విధానం వల్ల ఎలాంటి గందరగోళం లేకుండా ప్రక్రియ పూర్తవుతుందని అధికార వర్గాలు తెలిపాయి. ఇప్పటికే జిల్లా కలెక్టర్లు ఈ దిశగా తీవ్రంగా కృషి చేస్తున్నారు. రేపు సాయంత్రం 6 గంటల లోపు అన్ని జిల్లాల్లో రిజర్వేషన్ జాబితా ఖరారు చేసి పంచాయతీరాజ్ శాఖకు పంపించా లని కలెక్టర్లకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ గడువుతో రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌కు దారి సుగమం కానుంది. త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది.

# మావోయిస్టులకు బిగ్ షాక్.. భారీగా లొంగుబాటు

తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ దిశగా ఒక చారిత్రక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో ఏకంగా 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. సాయుధ పోరాట మార్గాన్ని వీడి, జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకొచ్చారు. లొంగిపోయిన ఈ మావోయిస్టులు తమ వద్ద ఉన్న ఆయుధాలను కూడా పోలీసులకు అప్పగించారు.

లొంగిపోయిన వారిలో ముగ్గురు కీలకమైన రాష్ట్ర కమిటీ సభ్యులు ఉండటం ఈ లొంగుబాటులో అత్యంత ముఖ్యమైన అంశం. కొయ్యల సాంబయ్య అలియాస్ ఆజాద్, నారాయణ అలియాస్ రమేశ్, సోమ్‌దా అలియాస్ ఎర్ర. వీరితో పాటు.. ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు కూడా లొంగిపోయిన వారిలో ఉన్నారు. ఈ 37 మందిలో.. ముగ్గురు మినహా మిగిలిన 34 మంది ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందినవారని డీజీపీ వెల్లడించారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా గత అక్టోబర్ 21న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులకు జనజీవనంలో కలిసిపోవాలని ఇచ్చిన పిలుపుమేరకే వీరంతా ప్రభావితమై లొంగిపోయారని డీజీపీ శివధర్ రెడ్డి వివరించారు. ఈ లొంగుబాటుకు ప్రభుత్వం తరపున తక్షణ సాయం కింద ఒక్కొక్కరికి రూ.25 వేలు అందజేశారు. వీరిపై ప్రకటించిన మొత్తం రివార్డు విలువ భారీగా ఉంది. ఒక్క ఆజాద్‌పై రూ.20 లక్షలు, అప్పాస్ నారాయణపై రూ.20 లక్షలు చొప్పున రివార్డు ప్రకటించబడింది. లొంగిపోయిన మావోయిస్టులందరిపైనా కలిపి మొత్తం రూ.1.41 కోట్ల రివార్డు ఉంది. ఆ మొత్తాన్ని పూర్తిస్థాయిలో వారికే అందజేస్తామని డీజీపీ స్పష్టం చేశారు. తెలంగాణకు చెందిన మావోయిస్టులకు ప్రభుత్వం ఇచ్చే పునరావాస ప్యాకేజీ పూర్తిగా అందుతుందని భరోసా ఇచ్చారు.

అజ్ఞాతంలో ఉన్న వారికి డీజీపీ సూచన..

తెలంగాణ రాష్ట్రానికి చెందిన మరో 59 మంది మావోయిస్టులు ఇంకా అజ్ఞాతంలోనే ఉన్నారని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. వీరిలో ఐదుగురు కీలకమైన కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నారు. ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, పాక హనుమంతు అలియాస్ గణేశ్, బడె చొక్కారావు అలియాస్ దామోదర్. వీరితో పాటు రాష్ట్ర కమిటీలో కూడా 10 మంది ఉన్నారని డీజీపీ వివరించారు.

శాంతియుత సమాజాన్ని నిర్మించే లక్ష్యంతో.. మిగిలిన మావోయిస్టులు కూడా హింసా మార్గాన్ని విడిచిపెట్టి, వీలైనంత త్వరగా లొంగిపోవాలని ఆయన సూచించారు. లొంగిపోయిన వారికి జీవితాన్ని పునర్నిర్మించుకునేందుకు ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందుతాయని.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీజీపీ ఉద్బోధించారు. ఈ భారీ లొంగుబాటు రాష్ట్రంలో మావోయిస్టు కార్యకలాపాలను పూర్తిగా నిలువరించడానికి ఒక బలమైన సంకేతంగా చెప్పుకోవచ్చు.

# రేవంత్‌పై లక్ష్మణ్ ఫైర్

ఇందిరా పార్క్, ఎన్టీఆర్ స్టేడియం భూములను లాక్కునే ప్రయత్నం చేస్తే అడ్డుకున్నామని గుర్తుచేశారు. పారిశ్రామిక భూములను ప్రజా ప్రయోజనాల కోసమే కేటాయించాలని డిమాండ్ చేశారు. పారిశ్రామిక భూములను లాక్కునే పాలసీని క్యాబినెట్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఒక బీజేపీ ఎంపీకి అధిష్టానం నోటీసు ఇచ్చిన అంశం తన దృష్టికి రాలేదని చెప్పుకొచ్చారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమిపై ఎక్కడ తప్పు జరిగిందో సమీక్షించుకుంటామని చెప్పారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఎన్నికలు ఖాయమన్నారు. అందులో బీజేపీ గెలుస్తుందంటూ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీకి మంచి రోజులు రాబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే హైదరాబాద్‌లో పారిశ్రామిక భూములు కాపాడుతామని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

## ఏసీబీ తుది నివేదిక.. కీలక అంశాలివే..

చాలన్న ది కేటీఆర్ సొంత నిర్ణయమని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వ అనుమతులు లేకుండానే రేస్ నిర్వహించడంతో క్విడ్ ప్రో కో జరిగిందని వివరించారు. బీఆర్ఎస్‌కి రూ.44 కోట్ల ఎలక్ట్రోరల్ బాండ్లు అందాయని తుది నివేదికలో పేర్కొన్నారు. ట్రైపార్టీ అగ్రిమెంట్‌కు ముందే బీఆర్ఎస్‌కి ఈ-బాండ్లు చెల్లించారని తెలిపారు.

ఫార్ములా-ఈ కార్ రేస్‌కు సంబంధించిన అనుమతులకు రాష్ట్ర గవర్నర్ సంతకం లేకుండానే ఐఏఎస్ అధికారి అరవింద్ రెండు అగ్రిమెంట్లు చేశారని స్పష్టం చేశారు. ఎంఏయూడీ నుంచి ఎలాంటి అనుమతులు పొందలేదని.. సీఎం, సీఎస్, ఆర్థిక మంత్రికి ముందస్తు సమాచారం ఇవ్వలేదని చెప్పుకొచ్చారు. దీంతో పాటుగా 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ ఉన్న కూడా చెల్లింపులు, అగ్రిమెంట్లు చేసి ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని తెలిపారు. ట్రైపార్టీ అగ్రిమెంట్‌లో లేకపోయినా.. సీజన్-9 కోసం రూ.20కోట్లు ఖర్చు చేశారని ఏసీబీ అధికారులు నివేదికలో ప్రస్తావించారు.

ట్రైపార్టీ అగ్రిమెంట్‌లో హెచ్ఎండీఏ లేకపోయినా కు రూ.46కోట్లు చెల్లించాలని.. ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, రెడ్డి బిల్ పాస్ చేశారని తెలిపారు. సీజన్-10 కోసం హెచ్ఎండీఏ నుంచి రూ.54.88కోట్లు చెల్లించారని చెప్పుకొచ్చారు. ఆర్బీఐ నిబంధనలు ఉల్లంఘించినందుకు హెచ్ఎండీఏపై అదనంగా రూ.8కోట్ల భారం పడిందని తెలిపారు. 2023 అక్టోబర్ 30వ తేదీన చేసుకున్న సెకండ్ అగ్రిమెంట్ కారణంగా.. సీజన్-10, 11, 12లతో కలిపి ప్రభుత్వంపై రూ.600కోట్లు భారం పడుతుందని వివరించారు. హెచ్ఎండీఏ లేకుంటే ఈ బాధ్యత పై పడేదని తెలిపారు. నిల్సన్ రిపోర్ట్ చూపిస్తూ రూ.700కోట్ల పెట్టుబడులు వచ్చాయని కేటీఆర్ అబద్దాలు చెప్పారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి రూ.700కోట్లు లాభం వచ్చినట్లు ఏ రిపోర్ట్‌లో లేదని స్పష్టం చేశారు. ఈ కేసులో దర్యాప్తునకు నిల్సన్ సహకరించలేదని తుది నివేదికలో ఉంది. అయితే, ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ కేసులో కేటీఆర్‌ని విచారించడానికి తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. గవర్నర్ అనుమతి ఇవ్వడంతో ఏసీబీ అధికారులు ఈ కేసులో దూకుడు పెంచారు.

## విషాదం.. ఆడుకుంటూనే బాలుడు మృతి



హైదరాబాద్ నగరంలో విషాదం చోటుచేసుకుంది. మైలార్‌దేవ్‌పల్లి పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్‌కు చెందిన అభయ్ అనే బాలుడు ఆడుకుంటుండగా ఆకస్మికంగా కుప్పకూలిపోయాడు. తల్లిదండ్రులు వెంటనే అతన్ని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గుండెపోటు కారణంగానే బాలుడు మరణించినట్లు వైద్యులు తెలిపారు. దీంతో బాలుడి కుటుంబ సభ్యులు, స్నేహితులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు.

# ఆవే మరియా పాఠశాలలో ముగిసిన టాలెంట్ 2025-2026 ఫెస్ట్










**ఉప్పల్, నవంబర్ 22 ( నమస్తే హైదరాబాద్):** రామంతాపూర్ అవే మరియా పాఠశాలలో హెచ్ఏఈఎస్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో హెచ్ఏఈఎస్ %శ×ఒ% టాలెంట్ ఫెస్ట్ 2025-2026 విజయవంతంగా ముగిసింది. ఈ ప్రతిభా సంబరంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సంస్థ చైర్మన్, కార్డినల్ పూల ఆంథోని చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. వ్యాస రచన,ఉపన్యాస పోటీ, చిత్రలేఖనం, పెయింటింగ్, సోలో గానం, బృంద గానం సోలో నృత్యం,ఫ్యాన్సీ డ్రెస్ ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు తమ విజయంతో పాటు పాఠశాలకు కూడా ప్రత్యేక గౌరవాన్ని తీసుకొచ్చారు.హెచ్ఏఈఎస్ విద్యాసంస్థల చైర్మన్, కార్డినల్ పూల ఆంథోని మాట్లాడుతూ పాఠశాలలు విద్యతో పాటు, ఇలాంటి సాంస్కృతిక సృజనాత్మక పోటీలను నిర్వహించడం వలన విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి. విజేతలుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.మీరు నేర్చుకున్న ప్రతిభను సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దుకోవాలని ఆయన విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం హెచ్ఏఈఎస్ వైస్ చైర్మన్ ఎరువ బాలశౌ రెడ్డి మాట్లాడుతూ...విద్యార్థులలోని సృజనాత్మకత నైపుణ్యాన్ని ప్రోత్సహించడంలో %నూాజుూ% సంస్థలు ముందుంటాయని తెలిపారు. ఆవే మరియా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కూరపాటి జయప్రతాప్ గారు మాట్లాడుతూ... ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు.

# జలమండలిలో పనిచేస్తున్న మీటర్ రీడర్స్ ని ఐ. ఎఫ్. ఎం. ఐ. ఎస్ పోర్టల్ లో చేర్చాలి: జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కలిసిన ప్రొఫెసర్ కోదండరాం









**హైదరాబాద్, నవంబర్ 22 ( నమస్తే హైదరాబాద్):** జలమండలి లో పని చేస్తున్నా అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం జలమండలి ఎం.డి. అశోక్ రెడ్డిని ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో కలిసి శనివారం వినతి పత్రం అందజేశారు. 673 మంది ఔట్సోర్సింగ్ మీటర్ రీడర్స్ ని ఐ ఎఫ్ ఎం ఐఎస్ లో చేర్చాలని జీవో 60 ప్రకారం కేటగిరి -2 కిందకు వస్తారని మీటర్ రీడర్స్ సమస్య ల గురించి చర్చించారు. జలమండలి ఎండి. అశోక్ రెడ్డి కి అవార్డు వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల గురించి ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి ఔట్సోర్సింగ్ ఉద్యోగికి ఉద్యోగ భద్రత ఉండాలని, గత ప్రభుత్వ హయం లో ప్రతి డిపార్ట్మెంట్ లో ఏజెన్సీ ల ముసుగులో జరిగే అవినీతిని అరికట్టాలని ఐ ఎఫ్ ఎం ఐ ఎస్ పోర్టల్ ని తీసుకువచ్చారని కోదండరాం పేర్కొన్నారు. క ఆలస్యం చేయకుండా ప్రభుత్వానికి ఔట్సోర్సింగ్ మీటర్ రీడర్స్ సహకరించి వెంటనే వీరిని ఐ ఎఫ్ ఎం ఐ ఎస్ పోర్టల్ లో నమోదు చేయాలని, కేటగిరి -2 కిందకు చేర్చాలని విజ్ఞప్తి చేశారు.దానికి జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ వెంటనే మీటర్ రీడర్స్ డేటా ని సేకరించాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీను, మందాల బాలకృష్ణ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్,జాహిరుద్దీన్, జేఏసీ సభ్యులు రమేష్,సురేష్,మనోజ్,సోమి రెడ్డి,రవి,శ్రీకాంత్ రెడ్డి,శేఖర్,విక్రమ్,వెంకటేష్,శ్రీకాంత్,గిరి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆశీస్సులు అందరి మీద వుండాలి

## -ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, నవంబర్ 22 ( నమస్తే హైదరాబాద్):** అయ్యప్ప ఆశీస్సులు అందరి మీద వుండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం చిలుకా నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు జెల్లి మోహన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాహుల్ గురు స్వామి, లక్ష్మణ్ గురు స్వాముల ఆధ్వర్యంలో జరిగిన మహా పడిపూజ లో కత్తి స్వామి జల్లి ప్రశాంత్ స్వామి పాల్గొనగా అష్టదశ కలశాభిషేకం పూజ, ఉదయం 5 గంటలకు గణపతి హెూమం, 9 గంటలకు దీపారాధన 12 గంటలకు పరిహారతి కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతరం భజన కార్యక్రమం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఉప్పల్, చిల్కానగర్ ప్రముఖులు, అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ లో అభివృద్ధి పనులను కార్పోరేటర్, ఎమ్మెల్యే తో కలిసి ప్రారంభించిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్





**ఉప్పల్, నవంబర్ 22 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ డివిజన్లో అభివృద్ధి పనులను కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ శనివారం ప్రారంభించారు. రామంతపూర్ డివిజన్లో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ సహాయ సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఇంద్రనగర్ కమిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణం %ద% రిపేర్లకు రూ. 35 లక్షలు,ఇంద్రనగర్ విహెచ్ఎం స్కూల్ లేన్ సీసీ రోడ్ నిర్మాణానికి రూ. 12.50 లక్షలు,ఆర్టీసీ కాలనీ సీసీ రోడ్లు నిర్మాణానికి రూ. 35 లక్షలు,బాలకృష్ణ నగర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లైన్ పనులకు రూ. 55 లక్షలతో నిర్మించే అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ. ఈటల రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం చర్చలు జరుపుతూ మల్కాజ్గిరి నియోజకవర్గానికి అదనపు నిధులు తీసుకురావడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, ప్రతి ప్రాజెక్టును ప్రణాళికాబద్ధంగా కార్పొరేటర్ల తో కలిసి పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు.కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి సహకరిస్తున్న ఎంపీ , ఎమ్మెల్యే లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం సంతోష్ కుమార్, జిహెచ్ఎంసి డీ.ఈ. నాగమణి, ఏ.ఈ. మౌనిక, స్థానిక ప్రజలు, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పార్టీ పదవులలో తగిన ప్రాధాన్యత కల్పించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన రామంతపూర్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు



**ఉప్పల్, నవంబర్ 22 ( నమస్తే హైదరాబాద్):** బిఆర్ఎస్ రామంతాపూర్ డివిజన్ నాయకులు శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. పార్టీ పదవులలో తగిన ప్రాధాన్యత కల్పించాలని ఎమ్మెల్యే ను వారు కోరారు. కాగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పార్టీ కోసం అంకితభావం తో పని చేసే కార్యకర్తలకు తప్పకుండా తగిన ప్రాధాన్యత కల్పిస్తానని, అన్ని కోణాలలో అలోచించి తగు నిర్ణయం తీసుకుంటానని హామీనిచ్చినట్లు బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో బిఆర్ఎస్ నాయకులు పాలకూరి శ్రీకాంత్ గౌడ్,సంబెటి నరేష్, సూరం శంకర్, చాంద్ పాషా, ఆపిల్ శ్రీను, మారుతీ జాదవ్,తుఫాన్, రామకృష్ణ, శరత్(చిట్టిబాబు),పెయింటర్ శ్రీను, సుధాకర్, శివ, ముకేష్ తదితరులు ఉన్నారు.

# రామంతాపూర్ లో వందేమాతరం 150 ఏళ్ల వేడుకలు

## – ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్. వి. ఎస్. ఎస్. ప్రభాకర్





**ఉప్పల్, నవంబర్ 22 ( నమస్తే హైదరాబాద్):** రామంతాపూర్ డివిజన్ లో లివందేమాతరం గీతం ఏ150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శనివారం రామంతపూర్ డివిజన్ వందేమాతరం 150 ఏళ్ల కార్యక్రమం కన్వీనర్ శీలం సోమశేఖర్ గౌడ్, కో కన్వీనర్లు తాళ్ల బాలకృష్ణ గౌడ్, దర్శనల సుధాకర్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన వందేమాతరం 150 ఏళ్ల వేడుకకు ముఖ్యఅతిథిగా ఉప్పల్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎన్. వి. ఎస్. ఎస్. ప్రభాకర్ విచ్చేసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఈ చారిత్రత్మక సందర్భాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా ఘనంగా వేడుకలు జరుపుకుంటుందని, వందేమాతరం కేవలం ఒక పాట మాత్రమే కాదని, భారతదేశ జాతీయెద్యమంలో స్పూర్తిని రగిలించిన గీతమని, అది దేశభక్తి, ఐక్యత, త్యాగం, ధైర్యానికి ప్రతీక అని ప్రభాకర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లిరామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు , రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా, బిజెపి సీనియర్ నాయకులు ముత్తినేని జగదీష్, శాఖ రవి, వెంపటి శ్రీనివాస్,వి.సురేష్, కాపర్తి మోహన్ కృష్ణ, కొండ సతీష్, సంకురి కుమారస్వామి, పలుగుల అంజయ్య పటేల్, బొడ్డుపల్లి ముత్యం, మహేశ్వర్ రెడ్డి, వనం యాదగిరి, దానయ్య, కొండ కృష్ణమూర్తి, శ్రీనివాస్ గౌడ్, దయాకర్ రెడ్డి, కృష్ణమూర్తి, తమ్మలి రవి, ఉపేందర్ యాదవ్, నిరంజన్ గౌడ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, బొడ్డుపల్లి ఆనంద్, జక్కా పర్వతాలు, వెంపటి రామ్ రాజ్,సురేష్ మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# వైష్ణవి లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్):** జగద్గిరిగుట్టలోని వైష్ణవి టెక్నో పాఠశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్, మల్లారెడ్డి ఆసుపత్రి లు సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు లయన్ బిర్రు ఆంజనేయులు, జోనల్ సభ్యులు లయన్ పాషాలు ముఖ్యఅతిథిలు గా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. జనరల్, గుండె, కంటి, దంత, మహిళ తదితర విభాగాలలో వైద్య పరీక్షలు చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులకు వివిధ పరీక్షల నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ సందర్భంగా లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు లయన్ బిర్రు ఆంజనేయులు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో లైయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. వైష్ణవి పాఠశాల యాజమాన్యం ముందుకు వచ్చి వైద్య శిబిరాన్ని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలతో పాటు, పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత, ఆస్పత్రుల వద్ద నిరంతరాయంగా టిఫిన్ ఏర్పాటు లాంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి పాఠశాల చైర్మన్ సిహెచ్ నరసింహులు గౌడ్, డైరెక్టర్ జి. బాలరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ సాయిబాబా, లయన్స్ క్లబ్ ప్రతినిధులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేతుల మీదుగా ప్రారంభం



**ధర్మసాగర్, నవంబర్ 22 (నమస్తే హైదరాబాద్):**ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల గ్రామ శివారులో కుడా ఆధ్వర్యంలో చేపట్టనున్న యూనిసిటీ వెంచర్ అభివృద్ధి, బిటీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన జరిగింది. దాదాపు 10 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న ఈ పనులను వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు.

"వరంగల్ అభివృద్ధి ఇక వేగం అందుకుంది" ౦ ఎంపీ కడియం కావ్య

ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ అభివృద్ధి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు దశలవారీగా సాగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి భారీగా నిధులు కేటాయిస్తున్నారని అన్నారు.

నగరంలో ఎయిర్పోర్టు, కోచ్ ఫ్యాక్టరీ, టెక్స్టైల్ పార్కు, స్పోర్ట్స్ స్కూల్ వంటి ప్రధాన ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. వరంగల్ ప్రజల ఎన్నో ఏళ్ల కల అయిన అండర్గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి సహా మొత్తం 4 వేల కోట్ల రూపాయలు మంజూరు చేయబడినట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి%–%సంక్షేమాలకు సమాన ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.

"నియోజకవర్గానికి కొత్త రూపు రానుంది" ౦ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కుడా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, కమిషనర్ చాహత్ బాజ్ పైకి ధన్యవాదాలు తెలిపారు.

యూనిసిటీ వెంచర్కు వెళ్లే నాలుగులైన్ బిటీ రోడ్డును ఉనికిచర్ల వరకు పొడిగించాలన్న అవసరం ఉందని వివరించారు.

త్వరలోనే అదే ప్రాంతంలో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం రాబోతోందని, బీసీసీఐ ఆధ్వర్యంలో నిర్మాణం జరగడం వల్ల ప్రాంతీయ అభివృద్ధికి మరింత ఊపుఏర్పడుతుందని చెప్పారు.అలాగే ఉనికిచర్ల%–%రాపాకపల్లి%–%దేవునూరు గుట్టల వరకు కొత్త రహదారి నిర్మాణం చేపడతామన్నారు. దేవునూరు గుట్టలను ఎకో టూరిజం స్పాట్గా తీర్చిదిద్దే యోచనలో ఉన్నామని, పార్కులు, ట్రెక్కింగ్ మార్గాలు, రిసార్ట్ వంటి సదుపాయాలు ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు.

స్పీకర్ నోటీసుపై స్పందన

ఫిరాయింపుల ఆరోపణలపై స్పీకర్ ఇచ్చిన నోటీసుకు మరింత సమయం కోరినట్లు చెప్పారు. స్పీకర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

గత పది ఏళ్లలో నియోజకవర్గం అధికార పార్టీలో ఉన్నా అభివృద్ధి జరగలేదని విమర్శించారు."నియోజకవర్గం అభివృద్ధి కోసం, ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నాను. అందులో భాగంగా 14 కోట్ల రూపాయలు తెచ్చాను" అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో పలువురు ఎమ్మెల్యేలు పార్టీ మారినా పదవులు ఇచ్చారని, అసలు పార్టీ మార్పులను ప్రోత్సహించింది కేసీఆర్ అని ఆరోపించారు.

"వాళ్లు చేస్తే సంసారం%ా% ఇంకొవ్వరు చేస్తే వ్యభిచారమా?" అంటూ ప్రశ్నించారు.

"ఉపఎన్నిక వచ్చినా పోటీ చేసేది నేనే%ా% గెలిపించేది ప్రజలే" అని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చాహత్ బాజ్ పై, కుడా అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రూప్ - 1 పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన ఎంపీడీవో మేనక పాడేల్



నియామకం పొందిన కుమారి మేనక పాడేల్ మరియు గ్రూప్ – 2 ద్వారా ఎంపీ ఓ నియామకం పొందిన శ్రీ వెంకటేష్ గార్లను పి ఆర్ టి యు టీఎస్ దేవరుప్పుల మండల శాఖ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసి గెజిటెడ్ ఆఫీసర్స్ సర్వీస్ బుక్ ను అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా, గౌరవ ఎంపీడీవో మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలోఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని ని దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుంది. కావున ఉపాధ్యాయులందరూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, మండల శాఖ అధ్యక్షులు గోలి తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వోడపల్లి ప్రవీణ్ కుమార్ గౌరవ రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు మరియు కార్యవర్గ సభ్యులు అయిన దోసపాటి శ్రీనివాస్, మదన్ మోహన్ రెడ్డి, రామన్న, రాజు, ఎండి కాజా, మాలతీలత, సుహాసిని, ప్రతాప్ రెడ్డి, దిలీప్ రెడ్డి ఉపాధ్యాయులు తదితరుల, పాల్గొన్నారు.

## గ్రూప్ - 1 పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన ఎంపీడీవో మేనక పాడేల్



**దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్ ) :** ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ వన్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి దేవరుప్పుల మండల నూతన ఎంపీడీవో గా నియామకం పొందిన కుమారి మేనక పాడేల్ మరియు గ్రూప్ - 2 ద్వారా ఎంపీ ఓ నియామకం పొందిన శ్రీ వెంకటేష్ గార్లను పి ఆర్ టి యు టీఎస్ దేవరుప్పుల మండల శాఖ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసి గెజిటెడ్ ఆఫీసర్స్ సర్వీస్ బుక్ ను అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా, గౌరవ ఎంపీడీవో మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలోఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని ని దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుంది. కావున ఉపాధ్యాయులందరూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, మండల శాఖ అధ్యక్షులు గోలి తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వోడపల్లి ప్రవీణ్ కుమార్ గౌరవ రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు మరియు కార్యవర్గ సభ్యులు అయిన దోసపాటి శ్రీనివాస్, మదన్ మోహన్ రెడ్డి, రామన్న, రాజు, ఎండి కాజా, మాలతీలత, సుహాసిని, ప్రతాప్ రెడ్డి, దిలీప్ రెడ్డి ఉపాధ్యాయులు తదితరుల, పాల్గొన్నారు.

## నేడు అనంతపురం జిల్లాలో పర్యటించనున్న జగన్



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి రేపు (23.11.2025) అనంతపురం జిల్లా రాప్తాడులో పర్యటించనున్నారు. ఆదివారం ఉదయం 11.30 గంటలకు రాప్తాడు చేరుకుని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకకు వైయస్ జగన్ హాజరుకానున్నారు. అనంతరం మధ్యాహ్నం తిరుగు పయనమవుతారు.

## ప్రజల సమస్యలు తెలుసుకొనేందుకు కుప్పం వెళ్తున్నాను



**(నమస్తే హైదరాబాద్):**ఏపీ సీఎం చంద్రబాబు భార్య, ఎన్టీఆర్ మెమోరి యల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి కుప్పం నియోజకవర్గంలో పర్యటించారు. శాంతిపురం, రామకుప్పం మండలాల్లో జరిగిన పలు కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ పర్యటనలో కొన్ని ఆసక్తికర సంఘటనలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా, ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఆమె, ఆధార్ కార్డు అందుబాటులో లేకపోవడంతో డబ్బులు చెల్లించి టికెట్ తీసుకో వడం అందరి దృష్టిని ఆకర్షించింది. వివరాల్లోకి వెళితే, శాంతిపురం మండలం కడపల్లె నుంచి తుమ్మిశి చెరువు వరకు భువనేశ్వరి మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా 'స్త్రీ శక్తి' పథకం అమలు గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఉచిత ప్రయా ణానికి ఆధార్ కార్డు తప్పనిసరి కావడంతో, మహిళా కండక్టర్ ఆమెను ఆధార్ కార్డు చూపించమని కోరారు. తన వద్ద కార్డు లేదని, ఫోన్‌లో ఉన్నప్పటికీ దానిని ఇంటి వద్దే మర్చిపో యానని భువనేశ్వరి తెలిపారు. దీంతో కండక్టర్ నిబంధనల ప్రకారం టికెట్ తీసుకోవా లని సూ చించగా, ఆమె వెంటనే అంగీకరించి డబ్బులు చెల్లించి టికెట్ కొనుగోలు చేశారు. అనంతరం నడింపల్లెలో జరిగిన సభలో భువనే శ్వరి మాట్లాడుతూ, తాను కుప్పం ఎందుకు వస్తున్నా నో వివరించారు. రాష్ట్ర అభివృద్ధి పనుల తో చంద్రబాబు తీరిక లేకుండా ఉన్నారని, అందుకే ఆయన బదులుగా ప్రతి మూడు నెలలకు ఒకసారి తాను వచ్చి ప్రజల సమస్యలు తెలుసు కుంటానని చెప్పారు. తన ప్రసంగాన్ని తమిళం లో "ఎల్లారక్కుం సౌగ్యమా?" (అందరూ బాగున్నారా?) అంటూ ప్రారంభించి స్థానికులను ఆకట్టుకున్నారు. అంతకుముందు మహిళల తో కలిసి కోలాటం ఆడి వారిలో ఉత్సాహం నింపారు.

## సాయిబాబా కాలనీలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ను ప్రారంభించిన ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, నవంబర్ 22 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ డివిజన్లో సాయిబాబా కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన 100 కే.వి ట్రాన్స్ఫర్మర్ ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు వల్ల విద్యుత్ ఒత్తిడి సమస్యలు తగ్గి, గృహాలకు నిరంతరంగా స్థిరంగా విద్యుత్ సరఫరా అందుతుంది అని తెలిపారు, ఈ కొత్త ట్రాన్స్ఫారం కోసం విద్యుత్ అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు. తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఈ. ప్రతిభ సోనీ , డి. ఈ. సుబ్బారావు , ఎ. డి ఈ. రవీందర్ , ఎ. ఈ. కిరణ్ కుమార్ రెడ్డి , కాలనీవాసులు అంజిరెడ్డి, సురేష్, తెలకల మోహన్ రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి, గణేష్, రత్నం, రామచంద్రయ్య, రమణారెడ్డి, మల్లేష్, వెంకటరెడ్డి, నరసింహ, సత్తిరెడ్డి, వెంకటేష్, తుమ్మల రాజేందర్ రెడ్డి, అన్వర్, బుడిగె మల్లేష్, శ్రీను, నాగూర్ భాష, పిరాంబి, వీరప్ప, వీరేష్ ఇతరులు పాల్గొన్నారు.

## చైల్డ్ గైడెన్స్ సెంటర్ నిరుపేద మానసిక వికలాంగ బాలలకు మార్గదర్శక దీపం










**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ కార్పొరేషన్, 16వ డివిజన్ గణేష్‌నగర్
మానసిక వికలాంగతతో బాధపడే నిరుపేద పిల్లలకు విద్య, సంరక్షణ, వ్యక్తిత్వ వికాసం అందించాలనే మహత్తర లక్ష్యంతో 1973 ఆగస్టు 6న ప్రారంభమైన చైల్డ్ గైడెన్స్ సెంటర్ (సిజిసి) నేడు వేలాది కుటుంబాలకు ఆశాకిరణంగా నిలుస్తోంది.

ఈ సంస్థను ఫౌండర్ ప్రెసిడెంట్ లలిత మోల్కోటి ఇద్దరు పిల్లలతో చిన్న స్థాయిలో ప్రారంభించారు. ఆరంభ సంవత్సరం నుంచే తన సేవాభావంతో, నిస్వార్థ కృషితో సంస్థను ఎదగదీసిన లలిత మోల్కోటి, 2000 సంవత్సరం వరకు 50 మంది మానసిక వికలాంగ పిల్లలకు విద్యాబోధన, సంరక్షణ అందిస్తూ సిజిసి ట్రస్ట్ రూపంలో సేవలు కొనసాగించారు.

2000 సంవత్సరంలో ఆమె నాటిన సేవావిత్తనాన్ని కొనసాగిస్తూ సంస్థను ముందుకు తీసుకెళ్లే బాధ్యతను డాక్టర్ ఫ్రాంక్ విశ్వనాథ్ స్వీకరించారు. అప్పటి నుంచి ఫౌండర్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి, నిరంతరం సేవా దృక్పథంతో సీజీసీని అభివృద్ధి దిశగా నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

ప్రారంభంలో 50 మంది పిల్లలతో సాగిన ఈ సేవా ప్రస్థానం, నేడు 2025 నాటికి 170 మంది విద్యార్థులు చదువుకునే స్థాయికి చేరింది. మానసిక వికలాంగ పిల్లల విద్య, ప్రత్యేక శిక్షణ, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాల్లో చైల్డ్ గైడెన్స్ సెంటర్ విశేష ఫలితాలు సాధించింది. ఎంతోమంది కుటుంబాల జీవితాల్లో వెలుగు నింపుతూ, పిల్లల్లో స్వయం ఆధారిత నైపుణ్యాలు పెంపొందిస్తోంది.

సంస్థ పరిపాలనను బలోపేతం చేస్తూ డి. రజని ప్రిన్సిపాల్‌గా, ఎం. జైనీ రోస్ కుమారి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వారి నాయకత్వంలో సీజీసీ అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తూ సమాజంలో మంచి పేరు సంపాదిస్తోంది.

అనాథ, నిరుపేద, మానసిక వికలాంగ పిల్లలకు ప్రేమతో, సేవాభావంతో, కుటుంబసభ్యుల మాదిరిగా చూసుకుంటూ 50 ఏళ్లకు పైగా నిరంతర సేవలందిస్తున్న ఈ సంస్థ పీర్జాదిగూడ ప్రాంతంలో ఒక గొప్ప సేవా ప్రబోధ సంస్థగా నిలుస్తోంది.

## ఆంధ్రప్రదేశ్‌కు మరో వర్ష బాదుడు.. దక్షిణ అండమాన్‌లో ఏర్పడిన అల్పపీడనం బలహీనపరుస్తుందా?

భారత వాతావరణ శాఖ ( తాజా బులెటిన్ ప్రకారం దక్షిణ అండమాన్ సముద్రం మరియు మలక్కా జలసంధి మధ్య ఒక కొత్త అల్పపీడన ప్రాంతం ఏర్పడింది. ఈ వ్యవస్థ ప్రస్తుతం బంగాళాఖాతం తూర్పు మధ్య భాగంలో కేంద్రీకృతమై ఉంది. ఇది నెమ్మదిగా పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ బలపడే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ అల్పపీడనం రాష్ట్రంలోని కోస్తా మరియు రాయలసీమ ప్రాంతాలపై ప్రత్యక్ష ప్రభావం చూపనుంది. నవంబర్ 24 నాటికి ఈ అల్పపీడనం వాయుగుండంగా మారి, తదనంతరం మరింత తీవ్రత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. దీని కదలిక దిశను బట్టి ఇది ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దాదాపు 800-1000 కి.మీ. దూరంలోనే ప్రయాణించే అవకాశం కనిపిస్తోంది. అయితే సిస్టమ్ ఇంకా దూరంగా ఉన్నప్పటికీ, దాని పరిధీయ ప్రభావం వల్ల రాష్ట్రంలో విస్తృత వర్షపాతం నమోదయ్యే అవకాశం ఎక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో కోస్తాంధ్ర మరియు రాయలసీమ ప్రాంతాలకు ఇప్పటికే ఎల్లో అలర్ట్ జారీ చేసినట్లు వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ



వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. కొన్ని చోట్ల గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదడి గాలులు వీచే అవకాశం కూడా ఉంది. రైతులు, మత్స్యకారులు, సామాన్య ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. తాజా అప్‌డేట్స్ కోసం అధికారిక వెబ్‌సైట్ మరియు మీ స్థానిక వాతావరణ కేంద్రాన్ని సంప్రదించండి. రాబోయే 48-72 గంటల్లో వాతావరణంలో మరింత మార్పులు రావొచ్చన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# ధర్మసాగర్‌లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేసిన కడియం కావ్య, కడియం శ్రీహరి







**ధర్మసాగర్, నవంబర్ 22: (నమస్తే హైదరాబాద్)** మహిళల ఆర్థిక బలోపేతమే రాష్ట్ర ప్రగతికి దారితీస్తుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్‌లోని సుస్మిత గార్డెన్స్‌లో ధర్మసాగర్, వేలేరు మండలాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ వేడుక శుక్రవారం విశేషంగా జరిగింది. కలెక్టర్ స్నేహ శబరీష్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

మహిళలే కుటుంబానికి పునాది ౦ ఎంపీ కడియం కావ్య

మహిళలు ఆరోగ్యంగా, ఆర్థికంగా బలంగా ఉండాలని, మహిళల ఎదుగుదలే దేశ పురోగతికి బాటలు వేస్తుందని ఎంపీ కావ్య అన్నారు. గతంలో మహిళలను కుట్లు%-%అల్లికలకే పరిమితం చేశారని, ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు పెద్దఎత్తున చర్యలు తీసుకుంటోందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు, పెట్రోలు బంకులు, సోలార్ యూనిట్లు, చిన్న%-%మధ్యతరహా పరిశ్రమలకు ప్రభుత్వం చేయూతనిస్తోందని వెల్లడించారు. కోటి మహిళలను కోటీశ్వరులతో చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

ఆడబిడ్డలకు అన్నగా, తండ్రిగా ౦ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని శ్రీహరి పేర్కొన్నారు. ఆడబిడ్డలకు చీరలు అందించడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు కలిగిన గౌరవానికి నిదర్శనమన్నారు.

ధర్మసాగర్ మండల సమాఖ్య ఆర్టీసీ బస్సు ద్వారా నెలకు 70 వేల ఆదాయం పొందుతోందని, వేలేరు మండలానికి త్వరగా బస్సు కేటాయించాలని కలెక్టర్, డిఆర్‌డివోలను కోరారు. కార్యక్రమంలో డిఆర్‌డివో శ్రీనివాస్, అదనపు డిఆర్‌డివో, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, డీపీఎం, ఏపీఎంలు, మండల%-%గ్రామ సమాఖ్యల వివోలు, మహిళా సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సంగ్రామ రణనినాధం వందేమాతరం





**దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్ )**బ్రిటీష్ తెల్లదొరల చేతిలో భంధీ అయిన భరతమాత విముక్తి కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామ మహోద్యమంలో ధేశ భక్తులకు తారక మంత్రం లాగా పనిచే సిన వందేమాతరం గీతం 150ఏళ్ళు పురస్కరించుకుని ఈ రోజు దేవరుప్పుల మండలంలో బీజేపీ మండల అధ్యక్షుడు బస్వ భాస్కర్ఆద్వర్యంలో, భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద విద్యార్థులతో మానవహారం చేపట్టి ప్రజలతో కలిసి సామూహికంగా వందేమాతరం గీతం ఆలపించడం జరిగింది.ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రామ్మోహన్ రెడ్డి.ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ బంకించంద్ర ఛటర్జీ చేతిలో పురుడోసుకున్న వందేమాతరం లక్షలాదిమంది ధేశ భక్తులకు తారక మంత్రం లాగా పనిచేసి స్వాతంత్ర్య సంగ్రామ మహోద్యమంలో ముందుండి పోరాడే విధంగా స్పూర్తిగా నిలిచిందని తెలిపారు.లక్షలాది మంది యువత ధేశ మాత విముక్తి కోసం తమ తన్,మన్,ధన్ సర్వస్వాన్ని త్యాగం చేయడానికి వందేమాతర గేయం ప్రేరణ కల్పించింది అని తెలిపారు.భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి ఎందరో మహానుభావులు వందేమాతరం స్పూర్తితో దేశభక్తిని అణువణువునా నింపుకొని భరతమాత దాస్య శృంఖలాలను తెంచడం కోసం తెగించి కొట్లాడి అతి చిన్న వయసులోనే తమ ప్రాణాలను త్రుణ ప్రాయంగా అర్పించారని,ఇంతటి స్పూర్తి వంతమైన రణనినాదం వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా,ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు అందరిలో మరొక సారి దేశభక్తిని పురిగొల్పే విధంగా ఈ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని,ఈధేశంలో నివసిస్తున్న ప్రజలుగా మన యొక్క స్పూర్తి గీతం, జాతీయ గీతం అయిన వందేమాతరం గీతం ప్రతీ ఒక్కరూ విధిగా ఆలపించి స్వాతంత్ర్య సంగ్రామ మహోద్యమంలో ధేశ మాత విముక్తి కోసం బలిదానాలు చేసుకున్న అమరవీరులకు నివాళులు అర్పించాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చింత సృజన్, మండల ప్రధాన కార్యదర్శి పన్నీరు రాజు, మండల ఉపాధ్యక్షులు భాస్కర్, సీనియర్ నాయకులు గోలి ఉప్పల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల పట్ల ప్రతి ఒక్కరం బాధ్యత వహిద్దాం. ఎమ్మార్వో ధనలక్ష్మి



**నమస్తే హైదరాబాద్ :** పిల్లల పట్ల ప్రతి ఒక్కరం బాధ్యత వహిద్దామని పెదకూరపాడు ఎమ్మార్వో ధనలక్ష్మి శనివారం అన్నారు ప్రభుత్వం, స్వచ్ఛందసంస్థలు కలిసి బాలల హక్కులను కాపాడుకోవడం మంచి పరిమాణం అని ఆమె తెలిపారు . పెదకూరపాడ మండల పరిషత్ ఆఫీసులో గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో బాలల హక్కులు మరియు పిల్లలు యువతపై జరుగుతున్న హింసపై జిఓ,ఎన్జీవో ప్రతినిధులతో సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత తండు లక్ష్మణ్ వహించారు. ముఖ్యఅతిథిగా గుడ్ షెఫర్డ్ సంస్థ మిషన్ డెవలప్మెంట్ ఆఫీసు మేనేజరు సంజయ్ విచ్చేసి మాట్లాడుతూ ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేస్తే బాలల హక్కులు కాపాడు వచ్చును అన్నారు. మా సంస్థ 74 దేశాల్లో బాలల హక్కుల పై మహిళల హక్కులపై పనిచేస్తుందన్నారుపెదకూరపాడు తహసిల్దారూ ధనలక్ష్మి విచ్చేసి మాట్లాడుతూ ఈ సమాజంలో ప్రభుత్వం ,స్వచ్ఛంద సంస్థలతో పాటు తల్లిదండ్రులకు కూడా పిల్లలపై బాధ్యత ఉండాలన్నారు. మండల పరిషత్ అధికారి సాయి లీల మాట్లాడుతూ పిల్లలు ఇంటర్నెట్ దూరంగా ఉండే విధంగా తల్లిదండ్రులు చూడాలన్నారు . ఐక్యరాజ్యసమితి పిల్లలకు కొన్ని ప్రత్యేకమైన హక్కులు కల్పించిందన్నారు.ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా బచ్పన్ బచావో ఆందోళన స్టేట్ కోఆర్డినేటర్ తిరుపతి రావు విచ్చేసి మాట్లాడుతూ ఈ సమాజంలో పిల్లలు ముఖ్యంగా నాలుగు విధాల సమస్యలకు గురవుతున్నారు. బాల్య వివాహాలు , బాలల వేధింపులు, బాల కార్మికులు ,బాలల అక్రమ రవాణా మొదలగు వాటితో ఇబ్బంది పడుతున్నారు. జిఓ ఎంఎస్ 31 ప్రకారం గ్రామస్థాయిలో బాలల కోసం ఒక పరిరక్షణ కమిటీ వేయాలి అందులో గ్రామ ప్రెసిడెంట్ చైర్మన్ గా మహిళా పోలీస్ కన్వీనర్ గా బాలలపై పనిచేసే ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ తో పాటు ఒక స్వచ్ఛంద ఒక బాలిక, ఒక బాలురు కమిటీ లో ఉండాలన్నారు. అప్పుడే గ్రామంలో పిల్లలు ఎంతమంది బడికి వెళ్తున్నారు ,ఎంతమంది కిషోర్ బాలికలు ఉన్నారు ,ఎక్కడ బాల్యవివాహాలు జరుగుతున్నాయి అనే విషయాలు మనకు తెలుస్తాయి అన్నారు .ఏదైనా సమస్య ఉన్నట్లయితే ఈ కమిటీ ద్వారా పరిష్కారం జరుగుతుందన్నారు . చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థలు కలిసి గ్రామస్థాయిలో హై స్కూల్ స్థాయిలోఈ బాల్య వివాహాల పైన బాలల హక్కుల పై అవగాహన అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక గ్రామంలో సి ఎమ్ పి ఓ చైల్డ్ మ్యారేజ్ ప్రొహిబిషన్ ఆఫీసర్ ఉండాలన్నారు అప్పుడే బాల్య వివాహాలను నిర్మూలించవచ్చు అన్నారు.సంస్థ కోఆర్డినేటర్ సిస్టర్ యాంటో మాట్లాడుతూ ఫోక్సో యాక్ట్ పై అవగాహన పిల్లలకు ఉండాలన్నారు. పిల్లలకు గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి అవగాహన కల్పించాలన్నారు. బాల హక్కుల సంబంధించిన ఆర్టికల్ 24 ప్రకారం పిల్లలకు ఆరోగ్య హక్కు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి నుండి దాసరి బెన్ని బాబు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీసులు, వీఆర్వోలు,వెల్ఫేర్ అసిస్టెంట్, అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్లు, ఏఎన్ఎం, సమస్త సిబ్బంది సిస్టర్ స్మిత, దిలీప్ ,పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అరటి రైతులు నష్టపోకుండా చర్యలు

## ముంబై, కోల్‌కతా మార్కెట్లలో విక్రయం
## మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోళ్లు
## తడిసిన పత్తినీ కొనుగోలు చేయాలి: సీఎం
## పుట్టపర్తి నుంచి అధికారులతో టెలికాన్ఫరెన్స్



**నమస్తే హైదరాబాద్ :** అమరావతి, నవంబరు రాయలసీమలో రైతులు పండించిన అరటిని ముంబై, కోల్‌కత్తా వంటి పెద్ద మార్కెట్లకు తరలించి, విక్రయించేలా చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. శనివారం పుట్టపర్తి నుంచి ఆయన.. అరటి ధరలు, పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లపై సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ‘అరటి ధరలు, కొనుగోళ్లపై ప్రతి రోజూ వ్యాపారులతో సమావేశాలు నిర్వహించాలి. మహారాష్ట్ర వంటి ప్రాంతాల్లో ఉన్న మార్కెట్లకు అరటి లోడుతో కూడిన రైల్వే వ్యాగన్లను పంపేందుకు చర్యలు తీసుకోవాలి. రాయలసీమలో 40వేల హెక్టార్లలో అరటి ఉత్పత్తి అవుతోంది. డిసెంబరులో మొదటి వారం నుంచి అరటి ధరలు మళ్లీ పెరిగే అవకాశం ఉంది. సీమలో పండిన అరటిని రవాణా చేసేందుకు ఓ ఏజెన్సీ ముందుకు వచ్చింది. అప్పటి వరకూ అరటి రైతులు నష్టపోకుండా తక్షణం చర్యలు చేపట్టాలి. ఎప్పటికప్పుడు అరటిని రవాణా చేసేలా ప్రణాళిక రూపొందించుకోవాలి’ అని ఆదేశించారు. అలాగే, మొక్కజొన్న రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని సీఎం నిర్దేశించారు. మొక్కజొన్నకు మద్దతు ధర కంటే తక్కువ రేటు పలుతున్నందున వ్యత్యాసాన్ని ధరల స్థిరీకరణ నిధి ద్వారా చెల్లించే అంశాన్ని పరిశీలించాలన్నారు. ఈ సారి 1.42లక్షల హెక్టార్లలో మొక్కజొన్న సాగైందని, 8.18 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలపగా, 2.04 లక్షల టన్నుల మొక్కజొన్నలను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని సీఎం సూచించారు. ఏజెన్సీల ద్వారా కొనుగోలు చేయించేందుకు ప్రయోగాత్మకంగా వాటి ద్వారా కొనుగోళ్లు చేపట్టాలన్నారు. ఈ విధానం సత్ఫలితాలిస్తే.. సమస్య ఎదురైనప్పుడు ఇదే విధానాన్ని అనుసరించవచ్చని చెప్పారు.పత్తి కొనుగోళ్లలో వేగం పెంచాలి

రాష్ట్రంలో రాగల మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పత్తి కొనుగోళు వేగవంతం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. రంగుమారిన, తడిసిన పత్తిని కూడా కొనుగోలు చేసేలా చూడాలని స్పష్టం చేశారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా సహించేది లేదన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రతి రోజూ తనిఖీ చేసి, ఎప్పటికప్పుడు రైతులతో మాట్లాడి, సమస్యల్ని పరిష్కరించాలని నిర్దేశించారు. స్లాట్ బుకింగ్ సమస్యను సీసీఐ పరిష్కరించిందని అధికారులు వివరించగా, సమీపంలోని జిన్నింగ్ మిల్లులకే పత్తిని రవాణా చేసేలా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. తేమ శాతం వంటి నిబంధనల కారణంగా పత్తి రైతులు నష్టపోకుండా చూడాలని సూచించారు.ఫ్రూట్ కేర్’తో అరటికి మంచి ధర

ఉద్యాన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు

అమరావతి, నవంబరు 22 అరటికి స్థానిక మార్కెట్ నుంచి అంతర్జాతీయ స్థాయి వరకూ మంచి ధర పలకడానికి ‘ఫ్రూట్ కేర్ యాక్టివిటీస్’ చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని ఉద్యాన శాఖ డైరెక్టర్ కె. శ్రీనివాసులు క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. అరటి మార్కెట్‌పై శనివారం ఆయన రాష్ట్ర స్థాయిలో ఎస్‌కే బనానా, ఐఎన్‌ఐ, నోవా, సంద్రియా, వేగ్రో, బంధన్ కంపెనీలలతో సమావేశం నిర్వహించారు. అరటిలో నాణ్యత ఉంటే కిలో రూ.7.50-8 చొప్పున రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నట్లు కంపెనీల ప్రతినిధులు తెలిపారు. నాణ్యత లేని అరటి పండ్లను స్థానిక వ్యాపారులు తక్కువ ధరకు తీసుకుంటున్నట్లు వివరించారు. వచ్చే నెల 15తర్వాత ధర పెరిగే అవకాశం ఉందన్నారు. దీనిపై డైరెక్టర్ మాట్లాడుతూ ప్రతి అరటి రైతూ ఫ్రూట్ కేర్ యాక్టివిటీ అవలంబిస్తే.. నాణ్యత పెరిగి, మార్కెట్‌లో మంచి ధర వస్తుందని చెప్పారు. దూర ప్రాంతాలకు ఎగుమతులు కూడా పెరుగుతాయన్నారు. మంచి రకాల అరటిసాగును ప్రోత్సహించడంతో పాటు, ఫ్రూట్ కేర్ యాక్టివిటీపై రైతుసేవా కేంద్రాల సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

# ఐఏఎస్ తిరుమణి శ్రీ పూజ వివాహ వేడుకలు



**నమస్తే హైదరాబాద్ :** యువ ఐఏఎస్ ల వివాహ వేడుక విశాఖపట్నం రిజిస్టర్ కార్యాలయంలో రెండు కుటుంబాల సమక్షంలో ఆత్మీయుల మధ్య రిజిస్టర్ వివాహం జరిగింది. ఆంధ్ర క్యాడర్ తిరుమణి శ్రీ పూజ ఐఏఎస్, మేఘాలయ కేడర్ ఐఏఎస్%జ%ఆదిత్య వర్మల వివాహం విశాఖపట్నం రిజిస్టర్ కార్యాలయంలో జరిగింది.

# వదిలేశారంతే!




**నమస్తే హైదరాబాద్ :** దర్శి, నవంబరు 22 : పంచాయతీల్లో నిధుల దుర్వినియోగంపై విచారణలుఅడుగు ముందుకు పడటం లేదు. విచారణాధికారులు ఉద్దేశపూర్వకంగా అక్రమాలను నీరుగార్చే ప్రయత్నాలు చేస్తున్నారు. దర్శి నియోజకవర్గంలో అనేక పంచాయతీల్లో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కొంతమంది అధికారులు అడ్డగోలుగా నిధులు దుర్వినియోగం చేశారు. అప్పటి వైసీపీ నాయకుల సహకారంతో పనులు చేయకుండా డ్రాచేసి పంచుకున్నారు. కొన్నిచోట్ల పనులు చేసిన వారికి బిల్లులు ఇవ్వకుండా సర్పంచ్‌లే నిధులు మింగేశారు. వీటిపై విచారణ చేస్తున్న అధికారులు తేల్చకుండా నాన్చుతున్నారు. దీన్ని ఆసరా చేసుకొన్న అవినీతి సర్పంచ్‌లు, పంచాయతీ అధికారులు తప్పులు బయటపడకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇప్పటికే కొన్ని పంచాయతీల్లో రికార్డుల్లో లెక్కలు మార్చి ఏమీ జరగనట్లు చూపుతున్నారు. కొంతమంది కోర్టులకు వెళ్లి ఉపశమనం పొందుతున్నారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా విచారణ అడుగు ముందుకు పడటం లేదు.

విచారణాధికారుల ఉదాసీనత

దర్శి మండలంలోని రాజంపల్లి, తూర్పువెంకటాపురం పంచాయతీల్లో నిధులు దుర్వినియోగమైనట్లు మూడేళ్ల క్రితమే ఆయా గ్రామాల ప్రజలు ఫిర్యాదులు చేయడంతో ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. రాజంపల్లి పంచాయతీలో రూ.28లక్షలు దుర్వినియోగమైనట్టు నిగ్గుతేల్చి చెక్ పవర్ రద్దు చేశారు. ఆతర్వాత ఉత్తర్వుల్లో ఉన్న లొసుగులను ఆధారం చేసుకొని కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకొని వారే మళ్లీ కొనసాగుతున్నారు. తూర్పువెంకటాపురంలో రూ.25లక్షలు నిధులు దుర్వినియోగమయ్యాయని గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామస్థులు జిల్లా అధికారులకు ఫిర్యాదుచేయగా విచారణాధికారిని నియమించారు. ఆ పంచాయతీలో విచారణ చేసిన అప్పటి డీఎల్‌పీవో ఏమీ తేల్చకుండానే బదిలీపై వెళ్లిపోయారు. అప్పటి అధికారుల సహకారంతో రికార్డులు క్రమబద్ధీకరించుకొని చక్కబెట్టుకున్నారు.

పంచాయతీ కార్యదర్శి చేతివాటం

గత వైసీపీ ప్రభుత్వంలో సామంతపూడి, జముకులదిన్నె, త్రిపురసుందరీపురం, తూర్పుచౌటపాలెం తదితర పంచాయతీల్లో చేపల పాటల ద్వారా వచ్చిన సొమ్మును, ఆర్థిక సంఘం నిధులను యథేచ్ఛగా బొక్కేసినట్లు ఆరోపణలు వచ్చాయి. అప్పట్లో వైసీపీ నాయకులు ఒక పంచాయతీ కార్యదర్శిని నిధులు ఉన్న పంచాయతీలకు ఇన్‌చార్జ్‌గా నియమించి వాటిని డ్రా చేయించి స్వాహా చేయించారు. అనంతరం పంచుకున్నారు. గ్రామస్థులు లబోదిబోమన్నా ఫలితం లేకుండాపోయింది. ప్రజా ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమాలకు పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకుంటారని భావించినప్పటికీ నాయకుల అండదండలతో బయట మండలాలకు బదిలీ చేయించుకొని ఆ ఉద్యోగి వెళ్లిపోయారు.

అవినీతి ఇలా..

తాళ్లూరు మండలం విఠలాపురంలో రూ.58లక్షలు దుర్వినియోగమైనట్లు అధికారులు తేల్చారు. ఆ పంచాయతీలో పనులు చేసిన కాంట్రాక్టర్‌కు బిల్లులు ఇవ్వకుండా సర్పంచ్ నిధులు డ్రా చేసుకున్నారన్న విషయం బయటపడటంతో చెక్‌పవర్‌ను రద్దు చేశారు. సంబంధిత సర్పంచ్‌కు నోటీసులు ఇవ్వకుండా అధికారులు చెక్‌పవర్ రద్దు చేయడంతో కోర్టుకు వెళ్లి ఉపశమనం పొందారు. అధికారులు ఉద్దేశపూర్వకంగానే అలా వ్యవహరించి అక్రమార్కులకు సహకరించారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ముండ్లమూరు మండలంలోని సింగన్నపాలెం, పూరిమిట్ల పంచాయతీల్లో కూడా నిధులు దుర్వినియోగమైనట్లు ఆరోపణలు వచ్చాయి. అధికారులు ఇటీవల సింగన్నపాలెం సర్పంచ్ చెక్‌పవర్‌ను రద్దు చేశారు. పూరిమెట్ల సర్పంచ్ అక్రమంగా నిధులు డ్రా చేసినట్లు నిర్ధారించి ఆయన చెక్‌పవర్‌ను గత సోమవారం రద్దు చేశారు.దొనకొండ పంచాయతీలో అక్రమాలు జరిగినట్టు గ్రామస్థుడు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణాధికారులు రికార్డులు పరిశీలించి తీసుకెళ్లారే గాని నేటికీ విషయాన్ని తేల్చలేదు.

కురిచేడు పంచాయతీలో నిధులు అక్కడ పనిచేస్తున్న ఉద్యోగి డ్రా చేసినట్టు ఫిర్యాదులు అందడంతో అక్కడ విచారణ జరుగుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పంచాయతీల్లో జరిగిన అక్రమాలు నిగ్గుతేల్చే విధంగా విచారణ చేయించాలని, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## నిలకడగా బంగారం, వెండి ధరలు




**నమస్తే హైదరాబాద్ :** బంగారం, వెండి ధరలు ఈ వారం అస్థిరంగా కొనసాగాయి. ప్రపంచ వాణిజ్య రంగంలో ఉపశమన సంకేతాలు, అమెరికా ఫెడ్ రిజర్వ్ డిసెంబర్‌లో వడ్డీ రేట్లు తగ్గింపు అంచనాలు బలహీనపడటం, డాలర్ ఇండెక్స్ బలంగా ఉండటం వంటి కారణాల వల్ల ఈ విలువైన లోహాల ధరల్లో హెచ్చుతగ్గులు చోటుచేసుకున్నాయి.ఇండియన్ బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ (ఐబీజేఏ) తెలిపిన వివరాల ప్రకారం, ఈ వారం ప్రారంభంలో (సోమవారం) రూ. 1,22,432గా ఉన్న బంగారం ధర శుక్రవారం రూ. 1,22,653 వద్ద ముగిసింది. ఈ వారంలో మంగళవారం రూ.1,21,691 కనిష్ఠ స్థాయికి చేరిన బంగారం, బుధవారం రూ.1,23,388 గరిష్ఠ ధరను తాకింది. వెండి ధర కిలో రూ.1,51,129కి చేరింది. సోమవారం రూ.1,54,933 వద్ద ప్రారంభమైన వెండి ధరల్లో కూడా హెచ్చుతగ్గులు కనిపించాయి. అంతర్జాతీయ మార్కెట్ కామెక్స్‌లో బంగారం ఔన్స్ ధర 4,079.5 డాలర్ల వద్ద ముగిసింది.

# సీఎం సహాయనిధి పేదలకు వరం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





**నమస్తే హైదరాబాద్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను బాధితులకు స్వయంగా అందజేసిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ . నియోజవర్గానికి చెందిన 109 మంది అర్హులైన లబ్ధిదారులకు 60,26,075 రూపాయల విలువైన చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే.

కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యలమీద స్పందిస్తూ, ఆపదలో ఉన్న వారిని ఆదుకునే దిశగా చర్యలు తీసుకుంటోందన్న ఎమ్మెల్యే.ప్రజల సమస్యలను నేరుగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, సహాయాన్ని అందించేలా కృషి చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన బాధితులు. ప్రజల కోసం ప్రభుత్వం అన్న భావనతో సీఎం చంద్రబాబు గారు, ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, మంత్రి నారా లోకేష్ గారు, మార్గదర్శకత్వంలో సహాయ నిధి పంపిణీ జరిగిందన్న ఎమ్మెల్యే. బాధలో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం తోడుగా ఉంటుందనే భరోసా కల్పిస్తున్నామన్న ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు వెన్న సాంబశివరెడ్డి, అచ్చంపేట మండల అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం, అమరావతి మండల అధ్యక్షులు మంచినేని రాజా, తదితరులు పాల్గొన్నారు

# 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలుస్తుందన్న ఉప రాష్ట్రపతి



**నమస్తే హైదరాబాద్ :** శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో పాల్గొన్న ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే నెంబర్-1 స్థానంలో నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధిలో నేటి పట్టభద్రులు కీలక భాగస్వాములు కానున్నారని ఆయన అన్నారు. శ్రీ సత్యసాయి జయంత్యుత్సవాల్లో గత మూడు రోజులుగా దేశంలోని అత్యున్నత స్థాయి ప్రముఖులు పాల్గొనడం, బాబా ఎంతటి శక్తిమంతులో తెలియజేస్తోందన్నారు.ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి మాట్లాడుతూ, "శ్రీ సత్యసాయి విద్యాసంస్థల్లో కనిపించే క్రమశిక్షణ, నిబద్ధత మరే యూనివర్శిటీలోనూ కనిపించవు. స్నాతకోత్సవంలో విద్యార్థులందరూ ఎంతో క్రమశిక్షణతో నేలపై కూర్చోవడం నన్ను ఆశ్చర్యపరిచింది. ఇంత పెద్ద ఎత్తున ఉచితంగా నాణ్యమైన విద్యను అందించడం గొప్ప విషయం. ఎంతమందిని గ్రాడ్యుయేట్లుగా తీర్చిదిద్దామనేది కాకుండా, ఎంతమందిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దామనే లక్ష్యంతో ఈ సంస్థ పనిచేయడం అభినందనీయం" అని కొనియాడారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ యవనికపై తనదైన ముద్ర వేస్తోందని రాధాకృష్ణన్ అన్నారు. "ఒకప్పుడు ప్రపంచం చెప్పేది భారత్ వినేది, కానీ ఇప్పుడు భారత్ చెప్పేది ప్రపంచం వింటోంది" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇన్నోవేషన్లకు కేంద్రంగా, సుస్థిరాభివృద్ధికి ప్రతిరూపంగా ప్రధాని మోదీ దేశాన్ని తీర్చిదిద్దారని తెలిపారు. కోవిడ్ టీకాలను మన దేశం కనుగొనడమే కాకుండా, 100కు పైగా దేశాలకు ఉచితంగా అందించిందని గుర్తుచేశారు. ఈ సహాయానికి కృతజ్ఞతగా ఒక దేశాధ్యక్షుడు ప్రధాని మోదీ పాదాలకు నమస్కరించిన సంఘటనను ఆయన ఉదహరించారు. భారతమాత శక్తిమంతమైనదే కాదు, దయ కలిగినదని చెప్పడానికి ఇదే నిదర్శనమన్నారు. కోవిడ్ టీకాలను వ్యాపారంగా చూడకుండా మానవతా దృక్పథంతో అందించడం వల్లే మోదీ గ్లోబల్ లీడర్‌గా ఎదిగారని స్పష్టం చేశారు.పట్టాలు అందుకున్న విద్యార్థులే భవిష్యత్ లీడర్లని ఉప రాష్ట్రపతి ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి లోకేశ్ రాజకీయాల్లోకి రావాలని సూచించినప్పుడు విద్యార్థుల నుంచి వచ్చిన స్పందన చూస్తే, వారిలో నాయకత్వ లక్షణాలు కనిపిస్తున్నాయన్నారు. సత్యసాయి బాబా సూత్రాలను, సిద్ధాంతాలను దేశ విదేశాలకు తీసుకెళ్లాల్సిన బ్రాండ్ అంబాసిడర్లు విద్యార్థులేనని పిలుపునిచ్చారు. ప్రస్తుతం సమాజానికి డ్రగ్స్ అతిపెద్ద సవాలుగా మారిందని, 'నో టూ డ్రగ్స్' అంటూ యువత పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాలని కోరారు. మంచి ఫలితాలు సాధించాలంటే పరిశోధన రంగానికి మరిన్ని నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

# పత్తి మొక్కజొన్న రైతుల సమస్యలపై సీఎం చంద్రబాబు సమీక్ష



**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్రంలో అరటి, పత్తి, మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టి సారించారు. ధరల పతనం, కొనుగోళ్లలో జాప్యం వంటి అంశాలపై ఆయన అధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించి, రైతులను ఆదుకునేందుకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా రాయలసీమ అరటి రైతులు, రాష్ట్రవ్యాప్తంగా పత్తి, మొక్కజొన్న రైతులు నష్టపోకుండా తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.రాయలసీమలో సుమారు 40 వేల హెక్టార్లలో పండుతున్న అరటికి సరైన ధర లభించకపోవడంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. డిసెంబరు మొదటి వారం నుంచి ధరలు పెరిగే అవకాశం ఉందని అధికారులు చెప్పగా, అప్పటివరకు రైతులను నష్టపోనివ్వకూడదని సీఎం స్పష్టం చేశారు. రాయలసీమ అరటిని ముంబై, కలకత్తా వంటి ప్రధాన మార్కెట్లకు రైల్వే వ్యాగన్ల ద్వారా తరలించేందుకు తక్షణమే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇందుకు ఓ ఏజెన్సీ ముందుకు వచ్చిందని అధికారులు తెలపగా, రవాణాకు పటిష్టమైన ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అరటి ధరలు, కొనుగోళ్లపై వ్యాపారులతో ప్రతిరోజూ సమావేశాలు నిర్వహించి, మార్కెట్‌ను నిరంతరం పర్యవేక్షించాలని ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకోవాల్సిన దుస్థితి నుంచి మొక్కజొన్న రైతులను గట్టెక్కించేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. ధరల వ్యత్యాసాన్ని ధరల స్థిరీకరణ నిధి ద్వారా చెల్లించే అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. ఈసారి 8.18 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వస్తుందని అంచనా వేయగా, మార్క్‌ఫెడ్ ద్వారా 2.04 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ప్రయోగాత్మకంగా ఇతర ఏజెన్సీలతో కొనుగోళ్లు చేపట్టాలని పేర్కొన్నారు.పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సహించేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. రానున్న వర్షాల దృష్ట్యా కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. రంగుమారిన, తడిచిన పత్తిని కూడా కొనుగోలు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిబంధనలైన తేమ శాతం వంటి కారణాలతో రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. సీఎం సూచనలతో స్లాట్ బుకింగ్ సమస్య పరిష్కారమైందని అధికారులు వివరించారు. కొనుగోలు కేంద్రాలను ప్రతిరోజూ తనిఖీ చేస్తూ, రైతులతో నేరుగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

# కార్యకర్తల కుటుంబం సంక్షేమమే లక్ష్యం: ఎమ్మెల్యే కొండయ్య

**నమస్తే హైదరాబాద్ :** దేశాయిపేట పంచాయతీ పరిధిలో ఆనుములపేట కు చెందిన బొడ్డు మోహన్ రావు ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మరణించిన నేపథ్యంలో శనివారం ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం ద్వారా మంజూరైన 5 లక్షల రూపాయల చెక్కు మరియు కార్యకర్త సంక్షేమ నిధి నుంచి మంజూరైన మరో 5 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే కొండయ్య మోహన్ రావు సతీమణి మాధవికి అందజేశారు. కార్యకర్తలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అండగా ఉన్నాడని ఎమ్మెల్యే తెలియజేశారు. తాను కూడా అండగా ఉంటానని ఏ సమస్య వచ్చినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కొండయ్య ఆమెకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వగ్గంపల్లి (జడ్.పి.హెచ్. ఎస్) ఎస్.ఎస్.సి. పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చెయ్యాలి:

**నమస్తే హైదరాబాద్ :** ప్రకాశం జిల్లా పామూరు మండలం పరిధిలోని వగ్గంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యాబోధనలోను మరియు క్లస్టర్ సమావేశాల సమయంలో కీలక కేంద్రంగానూ కొనసాగుతోంది. ప్రస్తుతం ఎస్.ఎస్.సి. పరీక్షా కేంద్రం సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న పామూరు లో ఉంది.. ఈ దూరం కారణంగా గ్రామీణ విద్యార్థులు పరీక్షల సమయంలో అనేక తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.వగ్గంపల్లి, చిలమకూరు, వీరభద్రాపురం, పడమట కట్టకిందపల్లి, నగ్రమారెల్ల, మార్కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి దాదాపు 200 మందికి పైగా విద్యార్థులు ప్రతీ సంవత్సరం ఎస్.ఎస్.సి. పరీక్షలకు పామూరుకు వెళ్లవలసి వస్తోంది. రవాణా సౌకర్యాల లేమి, ఎండాకాలం లో ప్రయాణ అసౌకర్యం, మరియు భద్రతా సమస్యలు విద్యార్థులపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి.వగ్గంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పరీక్షా కేంద్రం ఏర్పాటుకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. పది విశాలమైన తరగతి గదులు, 200 సీట్ల సామర్థ్యం, సరిపడిన ఫర్నిచర్, ప్రహరీ గోడ, విశాలమైన ఆటస్థలం మొదలైన అన్నీ సౌకర్యాలతో జాతీయ రహదారి పక్కనే ఉంది. అదనంగా పాఠశాల చుట్టుపక్కల 4%-%9 కి.మీ పరిధిలోనే ఐదు హై స్కూల్లు ఉన్నాయి.ఈ పరిస్థితుల దృష్ట్యా వగ్గంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్.ఎస్.సి. పరీక్షా కేంద్రాన్ని కొత్త గా ఏర్పాటు చేయాలని, ఈ నిర్ణయం గ్రామీణ విద్యార్థుల భద్రత, సౌలభ్యం, మరియు పరీక్షా ఫలితాల మెరుగుదలకు ఎంతో తోడ్పడుతుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ ని ఈ పాఠశాలల పరిధిలోని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావంతులు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుచున్నారు.

## మైనార్టీల పక్షపాతి కూటమి ప్రభుత్వం.. షేక్ హాజీ గౌస్ (టిడిపి మండల ప్రధాన కార్యదర్శి)



**నమస్తే హైదరాబాద్ :** సీఎం చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం మైనార్టీల పక్షపాతి కూటమి ప్రభుత్వమని పామూరు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్ అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇమామ్, మౌజనులకు గౌరవ వేతనంగా 90 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎన్డీఏ కూటమి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి కూటమి ప్రభుత్వం ముస్లిం మైనార్టీ లకు సంక్షేమ పథకాలు అందించడంతోపాటు, ప్రభుత్వ నామినేట్ పోస్టుల్లో సముచిత స్థానం కల్పించినందుకు ముస్లిం మైనార్టీలు కూటమి ప్రభుత్వానికి అండగా ఉండి రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో తమ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలియజేశారు.

## నుడా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**నమస్తే హైదరాబాద్** నగరం లో జరిగిన నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (నుడా) సమావేశానికికందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి పురపాలకశాఖమంత్రి పొంగూరు నారాయణ , జిల్లాలోని ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కందుకూరు మున్సిపాలిటీ అభివృద్ధిపై సుదీర్ఘచర్చ జరిగింది.కందుకూరులో ఏర్పాటుచేసిన ఎం ఐ జి లే అవుట్, గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యానికి సాక్ష్యంగా నిలిచిందని, లేఅవుట్ లో మౌలిక వసతులు కల్పించలేదని ఎమ్మెల్యే నాగేశ్వరరావు సమావేశంలో ప్రస్తావించారు. గతంలో ప్లాట్లు కొన్నవారి పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. అక్కడ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందన్నారు. మిగిలిన ప్లాట్ల అమ్మకాల విషయంలో కొత్తగా విధివిధానాలు రూపొందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పట్టణంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రోడ్ల వెడల్పు, ఇతర పనుల గురించి సమావేశంలో పాల్గొన్న వారికి ఎమ్మెల్యే వివరించారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో అనధికార లేఅవుట్లలో స్థలాలు, ప్లాట్లు కొనుగోలు చేసిన వారు, వెంటనే వాటిని క్రమబద్ధీకరించుకుని ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక కందుకూరు పట్టణంలో భారీగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపైన చర్చించామని తెలిపారు. నుడా నుంచి విడుదలయ్యే నిధులు, వాటితో ఇంకా చేపట్టాల్సిన పనులపై సమీక్ష జరిపి ప్రణాళికలను రూపొందించామని ఆయన వెల్లడించారు. నిరంతర అభివృద్ధి పనులకు మంత్రి నారాయణ ఎంతగానో సహకారం అందిస్తున్నారని, కందుకూరు ప్రజల తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , పట్టణ ప్రాంత అభివృద్ధికి అడిగిన వెంటనే నిధులు విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు.

## పొలం తగాదా విషయంలో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్




**నమస్తే హైదరాబాద్** కొమరోలు మండలం గోనేపల్లి గ్రామంలో పొలం వివాదం వల్ల గతంలో జరిగిన ఇరు వర్గాల దాడి ఘటనలో శనివారం ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసిన కొమరోలు ఎస్సై .. గతంలో ఇదే ఘటనపై 9 మందిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.కేసు విచారణలో భాగంగా మరో ఇద్దరు పెద్దినేని శేఖర్ , పెద్దినేని రమేష్ వ్యక్తులను నేడు అదుపులోకి తీసుకొని గిద్దలూరు కోర్టులో ప్రవేశపెట్టామని కొమరోలు ఎస్సై నాగరాజు తెలిపారు....


## షంషూర్ దంపతులను ఘనంగా సన్మానించిన ముజావర్ గౌస్ భాయ్



**నమస్తే హైదరాబాద్ :** కనిగిరి నియోజకవర్గం పామూరు గ్రామపంచాయతీ పరిధిలోని గోపాలపురం గ్రామంలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ హజరత్ కరీముల్లషా ఖాదరి ఉరఫ్ కాలేష పీర్ మస్తాన్ వలీ దర్గాలో శుక్రవారం రాత్రి పామూరు పట్టణ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ షంషూర్ ధర్మపత్ని సైరా బాను లను దర్గా ముజావర్ గౌస్ భాయ్ పూలమాల వేసి సన్మానించి దుష్యాలవులతో సత్కరించి బాబా వారి చిత్రపటాలను బహుకరించారు. ఈ సందర్భంగా గౌస్ భాయ్ మాట్లాడుతూ దర్గా అభివృద్ధి కొరకు షంషూర్ దంపతులు తమ వంతు సహాయ సహకారాలు అందించారని, జనవరి 1వ తేదీన జరిగే కంబల్ గంధాన్ని పురస్కరించుకొని కుల మతాలకు అతీతంగా భక్తులు తమ వంతు సహాయ సహకారాలు అందించి బాబా వారి కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు. షంషూర్ దంపతులు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా గోపాలపురం లో బాబా వారి దర్శనం నిమిత్తం విచ్చేయు భక్తులకు, సకల శుభాలు, చీడ, పీడ సోకిన వారిని బాబా ప్రార్థనలతో ప్రారదోలుతు భక్తుల విశేష మన్ననలు పొందుతున్న గౌస్ భాయ్ ని అభినందించారు. గోపాలపురంలోని దర్గాలో బాబా వారిని ప్రతి ఒక్కరు దర్శించుకోవలసిన ఆవశ్యకత ఉందని, బాబా వారి దర్శనంతో సకల చీడ, పీడ లు తొలగి పోయి సకల సౌభాగ్యాలు లభిస్తాయని భక్తులకు అపారమైన నమ్మకమని షంషూర్ తెలిపారు.

## బాలుర ఉన్నత పాఠశాలకు ఏ సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమం

**నమస్తే హైదరాబాద్ :** బాలుర ఉన్నత పాఠశాల లో 2023- 25 ఎన్ సి సి డిపార్ట్మెంట్ కు సంబంధించి' ఏ'సర్టిఫికెట్ పంపిణీ విజయవంతంగా జరిగింది. బాలుర ఉన్నత పాఠశాల లో ఎన్ సి సి డిపార్ట్మెంట్ 1965 నుండి విజయవంతంగా నిర్వహించబడుతుంది. ఎన్నో వేల మంది విద్యార్థులు ఈ పాఠశాల నుండి ఎన్ సిసి ఏ'సర్టిఫికెట్ పొంది ఉన్నారు. ఇక్కడ ఎన్ సి సి డిపార్ట్మెంట్ 34 ఆంధ్ర బెటాలియన్ ఒంగోలు ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది. 2023- 25 బ్యాచ్ కి సంబంధించి 37 మంది కాడేట్స్ పరీక్షకు హాజరవడం జరిగింది 37 మందిలో 37 మంది' ఏ , ఏ గ్రేడ్ తో పాసయ్యారని హెడ్మాస్టర్ ఎం. నరసింహమూర్తి తెలియ జేశారు .ఈ బహుకరణకు 34 ఆంధ్ర బెటాలియన్ ఒంగోలు నుండి హవాల్దర్ జస్పాల్ సింగ్ హాజరయ్యా రు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహమూర్తి ఎన్ సిసి కేర్ టేకర డబ్బుగొట్టు సుధాకర్ రావు .పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్. ఎం రమణయ్య గల. పాఠశాల స్టాప్ సెక్రెటరీ చిత్తారు వెంకటేశ్వర్లు . పాఠశాల సీనియర్ వ్యాయామ



ఉపాధ్యాయులు అసిస్టెంట్ ఎన్ సిసి ఆఫీసర్ సుబ్రహ్మణ్యం పాసైన ఎన్ సిసి విద్యార్థులను అభినంది%శీ%చారు.

## ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు ఘనంగా సన్మానం

**నమస్తే హైదరాబాద్ :** తాను ఎమ్మెల్యేగా విజయం సాధించడంలో కీలకపాత్ర వహించిన ముస్లిం మైనారిటీల సంక్షేమానికి అన్ని విధాలా కట్టుబడి ఉన్నారని ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఇమామ్, మోసాన్ లకు రూ 90 కోట్ల రూపాయల గౌరవ వేతనం విడుదల చేసిన నేపథ్యంలో, కందుకూరు నియోజకవర్గానికి చెందిన ముస్లిం సోదరులు, మత పెద్దలు ఆయన నుస్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ఇమామ్, మోసాన్ లకు గౌరవ వేతనం ఇచ్చే కార్యక్రమాన్ని 2014లో ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమల్లోకి తెచ్చారని గుర్తు చేశారు. కందుకూరులో తాను విజయం సాధించడంలో మైనార్టీ సోదరులందరూ ఎంతో కష్టపడ్డారని, వారిని తాను ఎప్పుడు మరిచిపోనని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఏ ముస్లిం సోదరుడు వచ్చినా, ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం సిఫార్సు చేస్తున్నారని చెప్పారు, పట్టణంలోని కోటకట్ట వీధిలో కబరస్తాన్ అభివృద్ధికి రూ 25 లక్షలతో త్వరలో పనులు చేపట్టబోతున్నట్లు వెల్లడించారు. అలాగే కూటమి ప్రభుత్వం వచ్చాక సుందరయ్య నగర్ లో ఇంటింటికి తాగునీటి కొళాయి ఏర్పాటు చేశామన్నారు. అన్ని వీధులు సి.సి రోడ్లుగా మార్చేందుకు ప్రతిపాదనలు తయారు చేశామని చెప్పారు. లింగసముద్రం మండలం పెదపవనిలో ముస్లిం మైనార్టీలకు సంబంధించిన స్థలం ఆక్రమణకు గురైతే, స్థానిక ముస్లిం సోదరుల అవసరాల మేరకు ఆ స్థలాన్ని సర్వే చేసి చుట్టూ ఫెన్సింగ్ వేయించామని చెప్పారు. కందుకూరు పట్టణంలో ముస్లిం జనాభా దామాషా ప్రకారం రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్ సీట్లు కేటాయిస్తామనిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ భాషా, పార్టీ నాయకులు



షేక్ రూబీ, షేక్ మున్నా, షేక్ సలాం, షేక్ ఫిరోజ్, ముస్లిం మైనార్టీ జాయింట్ సెక్రెటరీ సయ్యద్ నశీర్,షేక్ ఖాదర్బాషా, జియవుద్దిన్,సయ్యద్ మూస, సయ్యద్ అస్మతుల్లా, షేక్ సలీం, షేక్ గౌస్ బాషా, సయ్యద్ ముస్తాక్, షేక్ సుభాని,గౌస్ బాషా, భాష,ఖుదుస్, సయ్యద్ జహీర్, హఫీజ్,నాయబ్ రసూల్,షేక్ నజీర్ భాష, కాలేశా,షేక్ రఫీ, షేక్ వలిభాష, ఆరిఫ్, రహమతుల్లా,ఆయా మసీదుల అధ్యక్షులు ఇమామ్, మౌజన్ పాల్గొన్నారు.

## కల్తీ నెయ్యి ముడుపులు ఎవరికి చేరాయి

### వాటిలో వైవీ సుబ్బారెడ్డి వాటా ఎంత
### ఢిల్లీలో సిట్ మకాం.. హవాలా ఏజెంట్ల విచారణ
### ప్రీమియర్ డెయిరీ చిన్న అప్పన్నకు ఇచ్చిన ముడుపులపై ఆరా

**నమస్తే హైదరాబాద్** తిరుపతి, నవంబరు 22: కల్తీ నెయ్యి కేసులో టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్నకు అందిన ముడుపులు, అవి ఎవరికి చేరాయి అన్న అంశంపై సిట్ లోతుగా దర్యాప్తు చేస్తోంది. అందులో భాగంగా సిట్ అధికారుల బృందం గత రెండు రోజులుగా ఢిల్లీలో మకాం వేసింది. ప్రీమియర్ డెయిరీ నుంచీ చిన్న అప్పన్నకు రెండు విడతలుగా ముడుపులు ముట్టినట్టు సిట్ ఇదివరకే గుర్తించిన సంగతి తెలిసిందే. వాటిలో కొంతగానీ, పూర్తిగా గానీ వైవీ సుబ్బారెడ్డికి చేరాయా అన్నదానిపై సిట్ దృష్టి సారించింది. ఇటీవల కస్టడీలో చిన్న అప్పన్నను ఐదు రోజుల పాటు ప్రశ్నించినప్పటికీ ఉపయోగపడే సమాచారమేదీ లభించలేదు. ముఖ్యంగా నాటి వైవీ సుబ్బారెడ్డికి ముడుపులు ముట్టాయా? లేదాబీ అన్నది తేల్చే ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో సిట్ ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించింది. చిన్న అప్పన్నకు ముడుపులు అందించిన హవాలా ఏజంట్ల నుంచే సమాచారం రాబట్టేందుకు యత్నిస్తున్నట్టు తెలిసింది. దీనికోసం సిట్ అధికారుల బృందం ఢిల్లీలో గత రెండు రోజులుగా మకాం వేసి హవాలా ఏజంట్లను విచారిస్తున్నట్టు సమాచారం. చిన్న అప్పన్నకు ఇచ్చిన ముడుపులు తర్వాత ఎవరికి చేరాయి అన్న దానిపై ఆరా తీస్తున్నారు. ముడుపులు పూర్తిగా, లేదా కొంత మేర వైవీ సుబ్బారెడ్డికి చేరి ఉంటాయని సిట్ అనుమానిస్తోంది.




వైవీ పీఏ కాబట్టే టీటీడీ వ్యవహారాల్లో చిన్న అప్పన్న జోక్యం చేసుకోగలిగాడని సిట్ విశ్వసిస్తోంది. రూ. కోట్ల విలువైన నెయ్యి సరఫరాను ప్రభావితం చేయాలంటే చిన్న అప్పన్న స్వతంత్రంగా చేయలేడని, వైవీ సుబ్బారెడ్డికి తెలియకుండా ఆ స్థాయిలో దందా చేయగలిగే అవకాశం లేదని సిట్ భావిస్తోంది. ఒకవేళ వైవీ సుబ్బారెడ్డికి చేరని పక్షంలో ఆ ముడుపులు ఏమయ్యాయి? అన్నది కూడా తేల్చాల్సి వుంది. ఇప్పటికే కీలక వ్యక్తుల్ని విచారించడం పూర్తవడంతో కల్తీ నెయ్యి కేసు దర్యాప్తు కూడా దాదాపు ముగిసినట్టు సమాచారం. ఒక బృందం చిన్న అప్పన్నకు ముడుపులపై ఆరా తీస్తుండగా, మిగిలిన బృందాలు తదుపరి చార్జిషీటుపై కసరత్తు మొదలుపెట్టినట్టు తెలిసింది.

## నెల్లూరులోని శ్రీనివాసమహల్‌తో తమకున్న బంధాన్ని గుర్తుచేసుకున్న సోమిరెడ్డి



టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తన పాత జ్ఞాపకాలను నెమరేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. నెల్లూరులోని తమ కుటుంబానికి చెందిన శ్రీనివాసమహల్ సినిమా హాల్ స్థలాన్ని సందర్శించినప్పుడు ఈ సంఘటన చోటుచేసుకుంది. ఒకప్పుడు రాజకీయాలకు కేంద్రంగా ఉన్న ఆ ప్రదేశంలో అడుగుపెట్టగానే పాత రోజులు గుర్తుకొచ్చాయని ఆయన ఎక్స్ వేదికగా వివరించారు.నెల్లూరులోని శ్రీనివాసమహల్ అంటేనే మాకు ఒక ఎమోషన్. మా కుటుంబానికి చెందిన ఈ సినిమా హాల్ అప్పట్లో పెద్ద పొలిటికల్ సెంటర్. ఎందరో రాజకీయ ప్రముఖులకు కేరాఫ్ అడ్రస్. కాలక్రమంలో మా కుటుంబం ఆ సినిమాహాలును విక్రయించగా ప్రస్తుతం జైనులు కొనుగోలు చేసి అపార్టుమెంటు నిర్మించారు. ఆ అపార్టుమెంటు ప్రాంగణంలో నిర్మించిన జైన్ మందిరం ప్రారంభోత్సవానికి పెద్దల ఆహ్వానం మేరకు నేను, మా సోదరుడు శ్రీనివాసులు రెడ్డి వెళ్లాం. అక్కడ అడుగుపెట్టగానే పాతరోజులు గుర్తుకొచ్చాయి. శ్రీనివాసమహల్ కేంద్రంగా చేసిన రాజకీయ కార్యకలాపాల జ్ఞాపకాలను నెమరేసుకున్నాం అని ట్వీట్ చేశారు. ఈ మేరకు సోమిరెడ్డి కొన్ని ఫొటోలను కూడా పంచుకున్నారు.

# సినిమా



## షాకింగ్ విషయం చెప్పిన అందాల భామ

హీరోయిన్స్ చాలా మంది సన్నజాజిలా కనిపించడానికి రకరకాల డైట్స్ ఫాలో అవుతుంటారు. హీరోయిన్స్ చాలా మంది మితంగా తింటారు. పైగా కొలస్ట్రాల్ లేని ఫుడ్, ఎక్కువగా జ్యూస్ లాంటి ఐటమ్స్ ఎక్కువగా తీసుకుంటుంటారు. అలాగే జిమ్ లో కసరత్తులు చేస్తూ చమట్లు చిందిస్తుంటారు. తాజాగా ఓ అందాల భామ చేసిన కామెంట్స్ ఇప్పుడు ఆసక్తికర గా మారాయి. తాను రోజుకు 10దోసెలు , 10 ఇడ్లీలు తింటాను అని తెలిపింది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? తెలుగు, తమిళ్ భాషల్లో విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది ఆ అమ్మడు. చేసింది తక్కువ సినిమాలే కానీ స్టార్ హీరోయిన్ గా రాణిస్తుంది. స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ లు అందుకుంటూ దూసుకుపోతుంది. ఇంతకూ ఆ ముద్దుగుమ్మ ఎవరంటే..తమిళ్ ఇండస్ట్రీ నుంచి ఎంతో మంది భామలు టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. ఎంతో మంది సక్సెస్ కూడా అయ్యారు. వారిలో కీర్తిసురేష్ ఒకరు. 2013లో గీతాంజలి అనే సినిమాతో హీరోయిన్ గా మలయాళీ చిత్రపరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఫస్ట్ సినిమాతోనే ఉత్తమ మహిళా అరంగేట్రం కథానాయికగా సైమా అవార్డ్ అందుకుంది. 2015 నాటికి కీర్తి తెలుగు, తమిళం, మలయాళం భాషలలో పలు చిత్రాల్లో నటించింది. ముఖ్యంగా తెలుగులో మహానటి సినిమాలో సావిత్రి పాత్రలో ఒదిగిపోయింది. ఈ సినిమాలో తన నటనకు ఉత్తమ నటిగా నేషనల్ అవార్డ్ అందుకుంది. ఈ సినిమా తర్వాత ఆమెకు తెలుగులో మరిన్ని ఆఫర్స్ క్యూ కట్టాయి.

తెలుగుతోపాటు హిందీలోకి తెరంగేట్రం చేసింది. కానీ హిందీలో ఆమెకు ఊహించినంత స్థాయిలో సక్సెస్ రాలేదు. 2024 డిసెంబర్ లో తన చిరకాల స్నేహితుడు ఆంటోని థాటిల్ ను వివాహం చేసుకుని వైవాహిక బంధంలోకి అడుగుపెట్టింది. వీరిద్దరి వివాహం గోవాలో మలయాళీ, క్రైస్తవ సంప్రదాయాల్లో జరిగింది. ప్రస్తుతం కీర్తి సురేష్.. విజయ్ దేవరకొండ సరసన రౌడీ జనార్దన్ సినిమాలో నటిస్తుంది. అలాగే రివాల్వర్ రీటా అనే సినిమా చేస్తుంది. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఫుడ్ విషయంలో నాకంటూ కంట్రోల్ ఉండదు. ఏది కావాలంటే అది తింటాను. మనస్ఫూర్తిగా నాకు నచ్చింది తింటానని చెప్పుకొచ్చింది. నేను రోజుకు 10 ఇడ్లీలు , లేదా 10 దోసెలు తింటానని తెలిపింది. ఇష్టంగా తిన్నప్పటికీ నేను వర్కౌట్స్ చేస్తానని చెప్పుకొచ్చింది కీర్తిసురేష్. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి.





## లైట్ తీసుకుంటే అంతే సంగతులు..

చలికాలంలో వేడి వేడి కాఫీ తాగడం వల్ల వచ్చే ఫీలింగ్ అద్భుతంగా ఉంటుంది. చాలా మంది తమ రోజును శక్తినిచ్చే కాఫీతోనే ప్రారంభిస్తారు. అయితే ఈ చలికాలంలో మీరు ఏ రకమైన కాఫీని ఎంచుకోవాలనే దానిపై ఆరోగ్య నిపుణులు ఒక ముఖ్యమైన సలహాలు ఇస్తున్నారు.

పాల కాఫీతో చలికాలంలో సమస్యేంటి?

సాధారణంగా చాలా మంది పాలు కలిపి కాఫీ తాగడానికి ఇష్టపడతారు. కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. చలికాలంలో పాలు కలిపిన కాఫీ తాగడం వల్ల దగ్గు, కఫాన్ని పెంచే అవకాశం ఉంది. పాలు శరీరంలో కొద్దిగా మంటను పెంచుతాయి. ఇది గొంతు నొప్పి లేదా చికాకుకు దారితీయవచ్చు. అందుకే శీతాకాలంలో పాల కాఫీని తాగకుండా ఉండాలని సలహా ఇస్తున్నారు.

బ్లాక్ కాఫీతో ప్రయోజనాలు ఇవే

శీతాకాలంలో బ్లాక్ కాఫీ శరీరానికి మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.కఫం తగ్గుదల: బ్లాక్ కాఫీ గొంతులో శ్లేష్మం పెంచదు. పైగా ఇది శరీరానికి వెచ్చదనాన్ని అందించి, దగ్గు పెరగకుండా నిరోధిస్తుంది.

జీర్ణక్రియ- యాంటీఆక్సిడెంట్లు: బ్లాక్ కాఫీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అలాగే, శరీరంలో యాంటీఆక్సిడెంట్ల స్థాయిని పెంచడం ద్వారా రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది.

బరువు తగ్గడానికి: మీరు బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నట్లయితే, బ్లాక్ కాఫీ మంచి ఎంపిక. ఎందుకంటే ఇది కేలరీలు తక్కువగా ఉండటంతో పాటు, జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది.

ఇదే కీలకం

కాఫీ తాగడం ఆనందదాయకంగా ఉన్నప్పటికీ, దాని పరిమాణాన్ని నియంత్రించుకోవడం చాలా ముఖ్యం.

సేఫ్ లిమిట్: రోజుకు ఒకటి నుండి రెండు కప్పుల బ్లాక్ కాఫీ తాగడం పూర్తిగా సురక్షితం, ఆరోగ్యకరమైనది.

ఎక్కువైతే నష్టం: ఎక్కువ కాఫీ తాగడం వల్ల అసిడిటీ, నిద్రలేమి, ఆందోళన వంటి సమస్యలు వస్తాయి.

మీరు చలికాలంలో కాఫీ తాగాలనుకుంటే.. పాల కాఫీ కంటే బ్లాక్ కాఫీని ఎంచుకోవడం ఆరోగ్యకరమైనది. ఇది శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. బరువు నియంత్రణలో సహాయపడుతుంది. గొంతు సమస్యలను కూడా నివారిస్తుంది. కానీ పరిమిత పరిమాణంలో మాత్రమే తీసుకోవాలని గుర్తుంచుకోండి.



## రోజూ ఇలా తీసుకుంటే..

ఉదయం పూట ఎంత బిజీగా ఉన్నా మీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా అవసరం. మన సాంప్రదాయ వైద్యంలో శతాబ్దాలుగా ఉపయోగంలో ఉన్న పసుపు ఆధునిక జీవనశైలి సమస్యలకు అద్భుత ఔషధంలా పనిచేస్తుంది. పసుపులో ఉండే శక్తివంతమైన సహజ సమ్మేళనం కర్కుమిన్, మీ మొత్తం ఆరోగ్యానికి అండగా నిలుస్తుంది.

యాంటీ %-% ఇన్ఫ్లమేటరీ పవర్‌హౌస్

పసుపులో యాంటీ-ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఉదయం ఖాళీ కడుపుతో పసుపు నీరు తాగడం వల్ల ఆర్థరైటిస్ వంటి నొప్పుల లక్షణాలు తగ్గడానికి సహాయపడుతుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలు, ఒత్తిడి వల్ల కలిగే నిరంతర శోథను తగ్గించి, దీర్ఘకాలిక సెల్యులార్ ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడానికి రోజువారీగా కర్కుమిన్‌ను తీసుకోవడం చాలా ముఖ్యం.

జీర్ణక్రియకు మద్దతు %-% రోగనిరోధక శక్తి పెంపు

పసుపు మానవ శరీరానికి రెండు విధాలుగా ఉత్తేజాన్నిస్తుంది.రోగనిరోధక శక్తి: దీనిలోని యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇచ్చే ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించడంలో సహాయపడతాయి.

పేగు ఆరోగ్యం: పసుపు విటమిన్లు %ూా, ఇ, జు, ఖ% లను మెరుగ్గా శోషించడానికి సహాయపడుతుంది. తద్వారా జీర్ణక్రియ సులభతరం అవుతుంది. ఉబ్బరం, నెమ్మదిగా జీర్ణం కావడం లేదా యాసిడ్ రిఫ్లక్స్‌తో బాధపడేవారికి, ప్రతిరోజూ పసుపు నీరు తాగడం వల్ల ఉపశమనం లభిస్తుంది.

ఎవరు తీసుకోవాలి? ఎప్పుడు తీసుకోవాలి?

మీరు మీ రోజువారీ దినచర్యలో పసుపు నీటిని చేర్చుకోవడం వలన పూర్తి ప్రయోజనాలను పొందవచ్చు.

ఉత్తమ సమయం: ఉదయం ఖాళీ కడుపుతో పసుపు తీసుకోవడం మంచిది.

ముఖ్య గమనిక

పసుపు ఆరోగ్యానికి మంచిదని భావించినంత మాత్రాన అందరికీ అది ఒకేలా ఉండకపోవచ్చు. మీరు గర్భవతి అయితే, రక్తం పలుచబడే మందులు తీసుకుంటుంటే లేదా పిత్తాశయ సమస్యలు ఉన్నట్లయితే, మీ ఆహారంలో పసుపును అధికంగా చేర్చుకునే ముందు తప్పకుండా వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.

## మళ్లీ కెప్టెన్‌గా రోహిత్ శర్మ.. బీసీసీఐ కీలక నిర్ణయం..!

టీమిండియా నాయకత్వంలో మరోసారి ఊహించని మార్పులు జరిగే అవకాశాలు ఉన్నాయి. శుభ్‌మాన్ గిల్, శ్రేయాస్ అయ్యర్ వంటి కీలక ఆటగాళ్లు గాయాల కారణంగా దూరమవడంతో సౌతాఫ్రికాతో జరగనున్న వన్డే సిరీస్‌కు రోహిత్ శర్మ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలని సెలక్టర్లు భావిస్తున్నట్లు సమాచారం. ఈ సిరీస్‌ల కోసం జట్టును ఆదివారం ప్రకటించే అవకాశం ఉంది. మూడు వన్డేల సిరీస్‌కు ప్రస్తుత కెప్టెన్ గిల్ దూరం కానున్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన మొదటి టెస్ట్ 2వ రోజున గిల్ మెడకు గాయమైంది. అలాగే భారత వన్డే వైస్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ కూడా ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో గాయపడ్డాడు.రోహిత్ శర్మకు పగ్గాలు

గిల్, అయ్యర్ అందుబాటులో లేకపోవడంతో సౌతాఫ్రికాతో జరిగే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు భారత సెలెక్టర్లు రోహిత్ శర్మ వైపు చూస్తున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత వన్డే కెప్టెన్సీ నుండి రోహిత్‌ను తొలగించడం జరిగింది. అయితే గిల్, అయ్యర్ గాయాల కారణంగా సెలెక్టర్లు మళ్లీ అతడికే జట్టు పగ్గాలు అప్పగించాలని యోచిస్తున్నారు. ఒకవేళ రోహిత్ అందుబాటులో లేకపోవడం లేదా వద్దు అనుకుంటే కేఎల్ రాహుల్, రిషబ్ పంత్, అక్షర్ పటేల్ వంటి వారికి కెప్ట్ అవకాశం దక్కనుంది. మరోవైపు హార్దిక్ పాండ్యా కూడా ఇంకా పూర్తిగా కోలుకోలేదని తెలుస్తోంది. ఈ క్రమంలో దక్షిణాఫ్రికా వన్డేకు దూరమయ్యే అవకాశం ఉంది.

టీ20 సిరీస్‌కు కూడా గిల్ దూరం

శుభ్‌మాన్ గిల్ మెడ గాయం కారణంగా ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు కూడా దూరమయ్యే అవకాశం ఉంది. గిల్ పూర్తిగా కోలుకోకపోతే యశస్వి జైస్వాల్, భారత కెప్టెన్‌గా ఎంపిక కానున్నారు. అలాగే ఇటీవల దక్షిణాఫ్రికా %ూా% తో జరిగిన అనధికారిక వన్డేలలో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న రుతురాజ్ గైక్వాడ్‌ను బ్యాకప్ ఓపెనర్‌గా జట్టులోకి చేర్చాలని సెలక్టర్లు భావిస్తున్నారు.




## ఊచకోత మాములుగా లేదుగా

ఇంగ్లాండ్-ఆస్ట్రేలియా మధ్య జరిగిన యాషెస్ తొలి టెస్ట్ రెండు రోజుల్లోనే ముగిసిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ నిర్దేశించిన 205 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ 2 వికెట్లు కోల్పోయి ఛేదించింది. టీ20 తరహాలో ఇంగ్లాండ్ బౌలర్లను ఊచకోత కోశాడు ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్. 69 బంతుల్లో తన సెంచరీ పూర్తి చేసిన హెడ్.. మొత్తంగా 83 బంతుల్లోనే 123 పరుగులు బాదాడు. లాబూషెన్ 51 పరుగులతో రాణించాడు.పెర్త్‌లో జరిగిన ఈ తొలి టెస్టు మ్యాచ్‌లో బౌలర్లు విశ్వరూపం చూపించారు. మొదటిగా ఆస్ట్రేలియా బౌలర్ మిచెల్ స్టార్క్ రెండు ఇన్నింగ్స్‌కు కలిపి 63 పరుగులిచ్చి 10 వికెట్లు పడగొట్టాడు. అలాగే ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ 5 వికెట్లతో అదరగొట్టాడు. ఇదిలా ఉంటే.. ఈ టెస్టులో ఆస్ట్రేలియా విధ్వసకర ఓపెనర్ ట్రావిస్ హెడ్ గురించి మాట్లాడుకోవాలి.. ఒక్కరు కూడా పెద్ద భాగస్వామ్యం నెలకొల్పలేకపోయిన ఈ పిచ్‌పై ఫోర్త్ ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించి అదరగొట్టాడు.బరిలోకి దిగిన తొలి బంతి నుంచి ఊచకోత కోశాడు ట్రావిస్ హెడ్. ఈ క్రమంలోనే యాషెస్ టెస్టులో ఒకే ఇన్నింగ్స్‌లో 4 కంటే ఎక్కువ సిక్సర్లు కొట్టిన విధ్వంసకర ఓపెనర్‌గా హెడ్ రికార్డుల్లోకి ఎక్కాడు. బజ్‌బాల్‌కు అసలైన ఊచకోత ఏంటో రుచి చూపించాడు. కేవలం 69 బంతుల్లోనే తన సెంచరీ పూర్తీ చేశాడు హెడ్. యాషెస్ టెస్టులో ఇది సెకండ్ ఫాస్టెస్ట్ సెంచరీ కాగా.. ఓవరాల్ టెస్టు చరిత్రలో జాయింట్ ఫాస్టెస్ట్ సెంచరీ సాధించిన ఓపెనింగ్ బ్యాటర్‌గా హెడ్ రికార్డుల్లోకి ఎక్కాడు. అటు చేజింగ్‌లో నాలుగో ఇన్నింగ్స్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ కొట్టింది కూడా ఈ విధ్వంసకర బ్యాటర్‌నే. ఇక ట్రావిస్ హెడ్ సెంచరీతో సోషల్ మీడియాలో మీమ్స్ వెల్లువెత్తాయి. అప్పుడు టీమిండియాకి.. ఇప్పుడు ఇంగ్లాండ్‌కి హెడ్ నైట్‌మేర్ అని అంటున్నారు. అలాగే '69' నెంబర్ ఇప్పుడు ట్రావిస్ హెడ్ ఊచకోతతో బాగా గుర్తుండిపోతుందని చెప్పుకొచ్చారు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..